7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 224 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 04 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-




# జగన్ నన్ను పశుపతి అన్నాడు..

## పశుపతి అంటే పరమశివుడు..

- మానవాళి కోసం గరళాన్ని మింగిన శివుడిలా.. ప్రజల కోసం నేను శివుడి అవతారమెత్తుతా
- ప్రజల కోసం ఎన్ని అవమానాలైనా భరిస్తా..
- ప్రజల్ని ఈ రాక్షసుడి నుండి కాపాడుకుంటా
- ప్రశాంతమైన కోనసీమలో కులం పేరుతో రాద్ధాంతం సృష్టించారు
- కోడికత్తి కమల్ హాసన్‌ని తరిమికొడదాం
- టీడీపీ 11 సార్లు డీఎస్సీ నిర్వహించింది... నువ్వేం చేశావ్ జగన్ రెడ్డీ?
- పచ్చగా ఉండే కొత్తపేటను జగ్గిరెడ్డి మాఫియా ముఠాలకు అడ్డాగా మార్చాడు
- కొత్తపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయలసీమ కావచ్చు, కోనసీమ కావచ్చు. ఎక్కడ చూసినా అదే స్పందన. గెలుపు మనదేనన్న ధీమా కళ్ల ముందు కనిపిస్తోంది. నూటికి నూరు శాతం అధికారంలోకి వస్తున్నాం. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నాం. రావులపాలెం అంటే గేట్ వే ఆఫ్ కోనసీమ. ఆకలితో ఉన్న సింహం వేట కోసం ఎదురు చూసినట్లు.. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. రెండు బటన్లు నొక్కి వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రశాంతతకు మారుపేరుగా నిలిచే కోనసీమలో ఎప్పుడూ లేని విధంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, కబ్జాలు, అక్రమ కేసులు, వసూళ్లు, కుల రాజకీయాలు, మాఫియా రాజ్యాలు, గంజాయి, డ్రగ్స్ తీసుకొచ్చారు. ఇక్కడ జగ్గి రెడ్డి అవినీతికి.. అక్కడ జగన్ రెడ్డి అవినీతికి అంతు లేకుండా పోయింది. జగన్ గ్యాంగ్ మహా దోపిడీకి రాష్ట్రం బలైపోయింది. తెలుగుదేశం జనసేన బీజేపీ కలిసింది ప్రజల కోసమే. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదు, రాష్ట్రానికి పట్టిన శని పోవాలని మొదటి నుండి ఒకే మాటపై నిలబడ్డారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి, దగా పడ్డ రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెట్టడం కోసమే బీజేపీతో కలిసి ముందుకు వెళ్తున్నాం. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలి. పూర్వ వైభవం కల్పించాలన్నదే తెలుగుదేశం ఏకైక లక్ష్యం.

**గరళం మింగి మానవాళిని కాపాడినట్లు జనాల్ని కాపాడుకుంటా**

పశుపతి అంటూ నన్ను ఉద్దేశించి మాట్లాడడం చూసి నవ్వుకున్నా. ఎందుకంటే.. పశుపతి అంటే

వివరాలు 2లో..





# జ్వరం తగ్గాక తెనాలి వస్తా..!

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

**తీవ్ర జ్వరం రావడంతో పిఠాపురం నుంచి హైదరాబాద్ పయనం**

**బుధవారం జరగాల్సిన తెనాలి సభ వాయిదా**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేనాని పవన్ కల్యాణ్ అస్వస్థతతో బాధపడుతూనే నిన్న పిఠాపురం నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగారు. దాంతో, ఆయనకు తీవ్ర జ్వరం రావడంతో చికిత్స కోసం పిఠాపురం నుంచి హైదరాబాద్ పయనమయ్యారు. వాస్తవానికి

వివరాలు 2లో..

# సీఎం జగన్‌కు లీగల్ నోటీసులు పంపిన పురందేశ్వరి

**విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో పురందేశ్వరిపై ఆరోపణలు రూ.20 కోట్లకు పరువునష్టం నోటీసులు పంపిన పురందేశ్వరి**

**సీఎం జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో సంధ్యా ఆక్వా కంపెనీకి, ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కుటుంబ సభ్యులకు సంబంధాలు ఉన్నాయని వైసీపీ నేతలు ఆరోపిస్తుండడం

వివరాలు 2లో..

# 175 సీట్లు గెలవాల్సిందే..

**కార్యకర్తలకు జగన్ దిశ నిర్దేశం**

**ఏడో రోజుకి చేరిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర**

**పార్టీ పథకాలను ప్రచారం చేయాలని హితవు**

**కుతుహలమ్మ కుమారుడు వైసిపిలో చేరిక**

**పెరాలసీస్ పేషెంట్ కు రూ.15 లక్షలు సాయం**

**పూతలపట్టులో నేడు జగన్ బహిరంగ సభ**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల్లో 175కి 175 సీట్లు సాధించే దిశగా నేతలు, కార్యకర్తలు పని చేయాలని సిఎం జగన్ ఆ పార్టీల నేతలకు పిలుపు ఇచ్చారు.. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా అమ్మగారిపల్లి నైట్ స్టే పాయింట్ వద్ద బుధవారం ఉదయం అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు చెందిన పలువురు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు నేడు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలను జగన్ పేరు పేరునా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో

వివరాలు 2లో..



# సీట్లు.. పోట్లు..!


## అసలేం జరుగుతంది..? కూటమిలో అభ్యర్థుల మార్పులపై చర్చలు..



**ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నా టీడీపీ-బీజేపీ-జనసేన కూటమిలో ఇంకా సీట్లు, అభ్యర్థుల మార్పులు కొనసాగుతునే ఉన్నాయి. ఇప్పటికే ఖరారైన కొన్ని సీట్లలో మార్పు ఖాయంగా కనిపిస్తోంది. పొత్తులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తి టికెట్ బీజేపీకి కేటాయించింది కూటమి. బీజేపీ అభ్యర్థిగా రామకృష్ణరాజు బరిలో ఉన్నారు.**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నా టీడీపీ-బీజేపీ-జనసేన కూటమిలో ఇంకా సీట్లు, అభ్యర్థుల మార్పులు కొనసాగుతునే ఉన్నాయి. ఇప్పటికే ఖరారైన కొన్ని సీట్లలో మార్పు ఖాయంగా కనిపిస్తోంది. పొత్తులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తి టికెట్ బీజేపీకి కేటాయించింది కూటమి. బీజేపీ అభ్యర్థిగా రామకృష్ణరాజు బరిలో ఉన్నారు. అయితే టికెట్ తనకే ఇవ్వాలని టీడీపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి పట్టుబడుతున్నారు. న్యాయం కోసం నల్లమిల్లి పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నారాయన. తల్లిని రిక్షాపై కూర్చోబెట్టుకుని కుటుంబ


వివరాలు 2లో..




# కడప నుంచే షర్మిల ఎన్నికల శంఖారావం..

## ఈ నెల 5 నుంచి బస్సు యాత్ర

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వంత గడ్డ కడపపై నుంచే షర్మిల ఎన్నికల శంఖారావం మోగించనుంది. ఈ మేరకు ఈ నెల 5వ తేదీ నుంచి బస్సు యాత్ర నిర్వహించనున్నారు షర్మిల. కడప జిల్లాలో ఎనిమిది రోజుల పాటు బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఈ నెల 5వ కాశీనాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి. కోడూరు, గోపవరం..6వ తేదీన బద్వేల్, అట్లూరు, కడపలో వైయస్ షర్మిల రెడ్డి బస్సు యాత్ర ఉంటుంది. 7వ తేదీ దువ్వూరు, చాపాడు, ఖాజీపేట, మైదుకూరు, బి. మఠం..8వ తేదీ కమలాపురం, వల్లూరు చెన్నూరు, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వీరపునాయిని పల్లి,10వ తేదీ చక్రాయపేట, వేంపల్లి, వేముల, పులివెందుల, సింహాద్రిపురం, లింగాలలో వైయస్ షర్మిల రెడ్డి బస్సు యాత్ర ఉంటుంది. 11వ తేదీన తొండూరు, ఎర్రగుంట్ల, కొండాపురం, ముద్దనూరు, మైలవరం..12వ తేదీన జమ్మలమడుగు, పెద్దముడియం, ప్రొద్దుటూరు, రాజుపాలెంలో వైయస్ షర్మిల రెడ్డి బస్సు యాత్ర ఉంటుంది.



# మూడ్నాలుగు రోజుల్లో శుభవార్త వింటా



నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు ఇప్పటికీ తనకు ఎంపీ టికెట్ వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే వైసీపీకి రాజీనామా చేసిన ఆయన టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి బాహాటంగా మద్దతు ప్రకటించారు. కానీ ఏ పార్టీలో చేరకుండా, వేచి చూసే ధోరణి

వివరాలు 2లో..

# కేరళలోని వాయనాడ్‌లో నామినేషన్ వేసిన రాహుల్ గాంధీ

2లో



# సీఎం జగన్‌కు లీగల్ నోటీసులు పంపిన పురందేశ్వరి

తెలిసిందే. ఈ ఆరోపణలను పురందేశ్వరి మొదటి నుంచి ఖండిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో, సీఎం జగన్ కు పురందేశ్వరి ఈ నెల 1న లీగల్ నోటీసులు పంపారు. సాక్షి పేపర్లో గత నెల 22 నుంచి 24 వరకు వరుసగా మూడ్రోజుల పాటు తనపై అసత్య కథనాలు ప్రచురించారని పురందేశ్వరి ఆరోపించారు. సంధ్యా ఆక్వా కంపెనీలో తన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా ఉన్నారని ఆ కథనాల్లో పేర్కొన్నారని, వాస్తవానికి ఆ కంపెనీకి, తన కుటుంబ సభ్యులకు సంబంధం లేదని స్పష్టం చేశారు. సంధ్యా ఆక్వా యాజమాన్యంతో తమకు ఎలాంటి బంధుత్వం లేదని తెలిపారు. సాక్షి పత్రిక ప్రచురణ సంస్థ జగతి పబ్లికేషన్స్ పరువునష్టం కింద రూ.20 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని వివరించారు. వైసీపీ నేతలు చేసే తప్పుడు ప్రచారానికి ముఖ్యమంత్రిగా, వైసీపీ పార్టీ అధినేతగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని లీగల్ నోటీసులో స్పష్టం చేశారు. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పురందేశ్వరి తన న్యాయవాది వీవీ సతీశ్ ద్వారా లీగల్ నోటీసు పంపారు. తాజాగా, ఈ అంశంపై పురందేశ్వరి సోషల్ మీడియాలో స్పందించారు. డ్రగ్స్ కేసులో దోషులను, అసలు నిజాలను దాచిపెడుతున్న వైసీపీ నేతలు ప్రతిపక్షాల మీద నెట్టివేసే కుతంత్రాలు చేస్తున్నారని మండిపడ్డారు. సంధ్యా ఆక్వా కంపెనీతో, తనకు గానీ, తన కుటుంబానికి గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఎలాంటి మచ్చ లేని నా రాజకీయ జీవితంపై జగన్, అతని అనుచరులు జగతి పబ్లికేషన్స్ ద్వారా చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తూ న్యాయపరమైన పోరాటం చేస్తున్నానని పురందేశ్వరి వెల్లడించారు.

# జ్వరం తగ్గాక తెనాలి వస్తా..!

(మొదటిపేజీ తరువాయి)

పవన్ బుధవారం తెనాలిలో వారాహి విజయభేరి సభలో పాల్గొనాల్సి ఉంది. ఆయన హైదరాబాద్ వెళ్లిపోవడంతో ఈ సభ వాయిదా పడింది. పవన్ ఆరోగ్యం పట్ల అభిమానుల్లోనూ, జనసేన పార్టీ శ్రేణుల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. అస్వస్థతకు గురికావడం వల్ల తెనాలిలో నిర్వహించవలసిన వారాహి యాత్ర, సభను వాయిదా వేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఆరోగ్యం కుదుటపడిన తర్వాత తెనాలి విచ్చేసి, వారాహి సభలో పాల్గొంటానని ఆయన పేర్కొన్నారు.

# మూడ్నాలుగు రోజుల్లో శుభవార్త వింటా

(మొదటిపేజీ తరువాయి)

అవలంబించారు. ఏపీలో 25 ఎంపీ స్థానాలు ఉండగా, టీడీపీ 17, బీజేపీ 6, జనసేన 2 సీట్ల చొప్పున పంచుకున్నాయి. కూటమిలో ఏ పార్టీ కూడా రఘురామకు టికెట్ కేటాయించలేదు. దాంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో, నేడు రఘురామకృష్ణరాజు విజయవాడ వచ్చారు. గన్నవరం ఎయిర్ పోర్టులో రఘురామకృష్ణరాజుకు టీడీపీ శ్రేణులు స్వాగతం పలికాయి. అనంతరం, రఘురామ బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో తాను తప్పక పోటీ చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు నాలుగు రోజుల్లో శుభవార్త వస్తుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.

# నన్ను అవమానించడమే వారి లక్ష్యం

## ఈడి పై మండిపడ్డ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**

ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించి మనీలాండరింగ్ కేసులో తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ మండిపడ్డారు. తనను అవమానించడమే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏకైక లక్ష్యమన్నారు. లోక్‌సభ ఎన్నికల కంటే ముందు తనను నిరోధించడమే వారి ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈడీ అరెస్టును సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసిన ఆయన, మధ్యంతర ఉపశమనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ధర్మాసనం బుధవారం విచారించింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, విక్రం చౌదరీలు వాదనలు వినిపించారు. ఢిల్లీ ముఖ్యమంత్రిని అరెస్టు చేసిన సమయం పలు సందేహాలకు తావిస్తోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత అరెస్టు చేయడం శోచనీయమన్నారు. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సాక్షాధారాలు ఏవీ లేవన్నారు. అరెస్ట్ చేసే ముందు ఆయన నివాసం వద్ద ఎలాంటి స్టేట్‌మెంట్ తీసుకోలేదన్నారు. అరెస్ట్‌కు ముందు ఈడీ అటువంటి ప్రయత్నమే చేయలేదన్నారు. కేజ్రీవాల్ పారిపోయే అవకాశం ఉందా? ఆయన ఒకటిన్నర ఏళ్లలో ఎవరినైనా సాక్షిని ప్రభావితం చేయడానికి ప్రయత్నించారా? ప్రశ్నించడానికి నిరాకరించారా? అని సింఘ్వీ వాదించారు. ఈడీ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్ వీ రాజు హాజరయ్యారు.

# ఘనంగా గణేష్ విగ్రహ ప్రతిష్ట

**రాజవొమ్మంగి, విశ్వంవాయిస్ న్యూస్**

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని రవీంద్ర నగర్ విద్యానగర్ ఏరియాలో బుధవారం గణేష్ విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు,పిల్లలు,భక్తులు పాల్గొన్ని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో రవీంద్ర నగర్ విద్యానగర్ భక్తులతో పాటు స్థానిక భక్తులు రాజవొమ్మంగి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జగన్ నన్ను పశుపతి అన్నాడు.. పశుపతి అంటే పరమశివుడు




(మొదటిపేజీ తరువాయి)

ప్రపంచాన్ని కాపాడేందుకు వచ్చిన పరమశివుడు. గరళాన్ని గొంతులో పెట్టుకుని మానవాళిని కాపాడాడు. అదే విధంగా నాపై ఎన్నో రకాల దాడులు చేశారు. అవహేళనలు చేశారు. అటు పవన్ కల్యాణ్ పై కూడా నిందలేశారు. మేము అన్ని రకాల అవమానాలను భరించాం. ఒకే నిబద్ధత, ఒకే ఆలోచనతో నిలబడ్డాం. తెలుగుజాతిని కాపాడుకోవాలనే లక్ష్యంతో అన్ని రకాల దాడుల్ని ఎదుర్కొన్నాం. దాడులు ఎదుర్కోవడమే కాదు.. బుల్లెట్ మాదిరిగా దూసుకెళ్తాం.

**మద్య నిషేధం హామీతో వచ్చి కల్తీ మద్యం వ్యాపారం**

మద్య నిషేధం చేశాకే మళ్లీ ఓట్లు అడుగుతా అన్నాడు. అమలు చేశాడా? ఎన్నికలకు ముందు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకుని, అధికారంలోకి వచ్చాక కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాడు. నిషేధం గాలికొదిలేసి.. రూ.60 ఉండే క్వార్టర్ రూ.200 చేశాడు. రూ.140 ఎవరి జేబుల్లోకి పోతోంది? తన ఆదాయం కోసం, తన ఖజానా నింపుకోవడం కోసం ప్రజల ప్రాణాలు తీసిన దుర్మార్గుడు ఈ జగన్ రెడ్డి. మద్యం తయారు చేసేది వీళ్లే, సరఫరా చేసేది వీళ్లే, అమ్మేది వీళ్లే. నిషేధం పేరుతో మళ్లీ ఓట్లు అడుగుతున్నారు. ఐదేళ్లుగా పరదాలు కప్పుకుని తిరిగాడు. ఆకాశంలో వెళ్తే కూడా చెట్లు నరికేస్తున్నాడు. ఇప్పుడు మరోసారి మోసపూరిత హామీలతో వస్తున్నాడు. అలా వచ్చిన వ్యక్తిని ప్రజలంతా ఏకమై నిలదీయాలి. మద్య నిషేధం చేయకుంటే ఓటు అడిగే హక్కు లేదని నిలదీయాలి. నాశిరకమైన బ్రాండ్లతో అనారోగ్యం బారిన పడ్డారు. వేలాది మంది ప్రాణాలు తీశాడు. గంజాయి తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు. విశాఖకు ఏకంగా 25 వేల కిలోల డ్రగ్స్ తీసుకొచ్చాడు. యువత జీవితాలను చిదిమేసి వారి ఖజానా నింపుకుంటున్నాడు. కిరాయి కొట్లలో కూడా గంజాయి అమ్మే పరిస్థితి తీసుకొచ్చాడు. ఐదేళ్లు వైసీపీ నేతలు నియోజకవర్గానికి ఏం చేశారు? గంజాయి, డ్రగ్స్ కి అలవాటు పడితే ఎవరూ మన చేతుల్లో ఉండరు. జాతి నిర్వీర్యమైపోతుంది. ప్రజలంతా ఆలోచించాలి. డ్రగ్స్, గంజాయి, కల్తీ మద్యం జోలికి వెళ్లొద్దు. మీ కుటుంబాలకు శోకం మిగల్చొద్దు.

**శవ రాజకీయాలకు పేటెంట్ జగన్ రెడ్డి**

గత ఎన్నికల సమయంలో బాబాయిని గొడ్డలితో నరికి చంపి ఆ సానుభూతితో గెలిచాడు. ఆ విషయాన్ని జగన్ రెడ్డి చెల్లెలే బయటపెట్టింది. షర్మిలను ఎంపీగా నిలబెట్టమన్నందుకే హత్య చేశాడని చెప్పింది. సొంత బాబాయిని చంపే వారు మనకు అవసరమా? కోడికత్తి డ్రామాలాడే వ్యక్తులు మనకు అవసరమా? కొత్తగా పింఛన్ వ్యవస్థపై రాజకీయం మొదలు పెట్టాడు. ఎన్టీఆర్ రూ.30తో పెన్షన్ మొదలు పెడితే.. 2014లో ముఖ్యమంత్రి అయ్యాక రూ.2000కు పెంచాను. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ముక్కుతూ మూలుగుతూ రూ.3000 అయ్యే సరికి జగన్ రెడ్డి పోతున్నాడు. అదే నేను అధికారంలోక వచ్చి ఉంటే.. తొలి రోజున రూ.3000 అందించేవాడిని. ఇప్పుడు మాటిస్తున్నా.. రేపు అధికారంలోకి రాగానే రూ.4000 ఇస్తా. వైసీపీ ఎంతగా దిగజారిందో తాజా పరిణామాలు నిదర్శనం. వాలంటీర్లు రాజకీయం చేయడానికి నేను వ్యతిరేకం తప్ప వాలంటీర్లకు కాదు. తటస్థంగా ఉండండి. అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తానని చెప్పాను. బాగా చదువుకున్న వారు కూడా రూ.5 వేల వాలంటీర్లుగా ఉండిపోయారు. అలాంటి వారికి ఉన్నత జీవితం కల్పిస్తానన్నాను. దీంతో వాలంటీర్లను వైసీపీ కార్యకర్తలుగా వాడుకోవడానికి ప్రయత్నించారు. వాలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేయడానికి వీల్లేదని, ప్రభుత్వ ఉద్యోగులే చెల్లించాలని ఎన్నికల కమిషన్ చెప్పింది. గ్రామ సచివాలయాల్లో 1.30 లక్షల ఉద్యోగులున్నారు. ఒక్కొక్కరు సగటున 40 మందికి ఇస్తే ఒకట్రెండు రోజుల్లో పూర్తైపోతుంది. కానీ, కోడి కత్తి డ్రామా కమల్ హాసన్ ఏం చేశాడో చూశాం. బాబాయిని చంపి సానుభూతితో ఓట్లు అడిగాడు. కోడికత్తితో మరికొంత సానుభూతి సంపాదించాడు. ఇప్పుడు వృద్ధుల్ని చంపేసి.. మనవల్ల చనిపోయారని డ్రామాలాడేందుకు కోడికత్తి కమల్ హాసన్ ప్రయత్నిస్తున్నాడు.

**టీడీపీ వృద్ధుల కడుపు నింపితే.. జగన్ కడుపు కొడుతున్నాడు**

అధికారులు, చీఫ్ సెక్రటరీ ఈ డ్రామాలకు సహకరించడం సిగ్గుచేటు. ఒక్క నెల ఇళ్ల వద్దకే పెన్షన్లు ఇవ్వలేరా? ప్రతిపక్షాలపై బురద జల్లడం కోసం పెన్షన్లు ఇవ్వకుండా ఆపేశారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర బాధితులందరికీ రూ.200 పెన్షన్ రూ.2000 చేశాను. ఆ రోజు అన్న క్యాంటీన్లతో పేదలందరికీ రూ.5కే కడుపునిండా అన్నం పెట్టాం. మూడు పూటలా భోజనం చేస్తే అయ్యే ఖర్చు నెలకు రూ.450 అంటే ఇంకా రూ.1550 మిగిలేది. కానీ నేడు అన్న క్యాంటీన్లు ఎత్తేశాడు. పైగా వృద్ధులతో శవ రాజకీయాలు చేస్తున్నాడు. శవ రాజకీయాలు, తప్పుడు రాజకీయాలను ఎండగట్టాలి. ఫేక్ ప్రచారాలు, తప్పుడు హామీలతో రాజకీయ లబ్ధిపొంది రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాడు. నేను హామీ ఇస్తున్నా.. అధికారంలోకి రాగానే ఇంటి దగ్గరకు తెచ్చి రూ.4000 పెన్షన్ ఇస్తా. ప్రభుత్వ ఖజానా మొత్తాన్ని ఖాళీ చేశాడు. ఈ రోజు 3వ తేదీ. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చావా? పెన్షన్లు ఇచ్చావా? ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులున్నాయా? నాటకాలాడి ప్రజల్ని రెచ్చగొట్టాలనుకుంటే చూస్తూ ఊరుకోను. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రజలంతా అండగా నిలవండి. పెన్షన్లు అందుకునే వరకు తోడుగా ఉండాలని కోరుకుంటున్నా.

**ప్రశాంతమైన కోనసీమలో కులం పేరుతో రాద్దాంతం సిగ్గుచేటు**

జగన్ రెడ్డి సైకో మనస్తత్వంతో ఏ ఒక్కరూ కంటి నిండా నిద్రపోయింది లేదు. పోలీసుల్ని గోడలు దూకించి.. ఏమీ లేని చోట కూడా కేసులు పెట్టి అవస్థలపాలు చేశారు. నాకు నచ్చిన ప్రాంతం ఈ కోనసీమ. ప్రశాంతకు మారు పేరుగా ఉండే ప్రాంతమిది. అలాంటి కోనసీమలో చిచ్చు పెట్టారు. కులం పేరుతో రాద్దాంతం సృష్టించారు. వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టారు. రైతు, రైతు కూలీ జగన్ రెడ్డికి ఓటేస్తారా? సబ్సిడీలు అందుతున్నాయా? నీళ్లు రావు, గిట్టుబాటు ధరలు అందవు. రూ.12500 ఇస్తానని చెప్పిన ఈ దొంగ కేంద్రం ఇచ్చే రూ.6000ను తన ఖాతాలో వేసుకున్నాడు. మనం కట్టిన ఇళ్లకు రంగులేసుకుని రిబ్బన్లు కట్ చేసుకున్నాడు. రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. దేశంలోనే అత్యధిక అప్పులు గల రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. ప్రతి రోజూ సగటున మూడు రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఎక్కడి నుండో వచ్చిన కాటన్ దర దవళేశ్వరం బ్యారేజీ కట్టినందుకు దేవుడిలా కొలుస్తున్నారు. అలాంటి ప్రాంతంలో క్రాప్ హాలిడే ప్రకటించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. రాష్ట్ర విభజన తర్వాత పోలవరం కట్టే బాధ్యత మనకి వచ్చింది ఐదేళ్లలో 72 శాతం పనులు పూర్తి చేశాం. 2020 టార్గెట్ పెట్టుకుని పనులు చేశాం. అదే జరిగితే గోదావరి జిల్లాల్లో మూడు పంటలు పండేవి. కానీ, జగన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టుని నిర్వీర్యం చేశాడు. ధాన్యం సేకరణకు సంచులు కూడా ఇవ్వలేని దిక్కుమాలిన స్థితిలో జగన్ రెడ్డి ఉన్నాడు. ధాన్యం అమ్ముకోవాలంటే కూడా ఎదురు లంచాలివ్వాల్సిన దుస్థితి కల్పించాడు. క్వార్టర్ బాటిల్ ఇచ్చి, కులం, మతం ప్రాంతం పేరుతో చిచ్చు పెట్టి చలికాచుకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. రావులపాలెంలో రెడ్లు ఎక్కువ. జగ్గి రెడ్డికి తప్ప ఏ రెడ్డికైనా న్యాయం జరిగిందా? కాంట్రాక్టర్లు, ఫైనాన్షియర్లు, వ్యాపారస్తులు అంతా నాశనమైపోయారు. తాను బాగుంటే చాలు అనేలా జగన్ వ్యవహరిస్తున్నాడు.

ఆక్వాను ఆదుకునే బాధ్యత నాది. కోనసీమలో 2 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు అవుతోంది. దేశంలోనే ఆక్వా ఎగుమతుల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. జగన్ రెడ్డి వచ్చాక ఖర్చు మూడు రెట్లు పెరిగింది. మద్దతు ధర రావడం లేదు. సీడ్, సీడ్, మందులు, సెస్ అన్నీ పెంచేశాడు. రూ.300 వచ్చే కరెంటు బిల్లు రూ.1500 అయింది. ఆక్వా రంగం కూలిపోయింది. రూ.1.50కి యూనిట్ ఇస్తానని జోన్, నాన్ జోన్ అంటూ నిబంధనలు పెట్టాడు. నేను హామీ ఇస్తున్నా.. ఆక్వ రంగాన్ని కాపాడుతా. రూ.1.50కే యూనిట్ ఇచ్చే బాధ్యత తీసుకుంటా. ఆర్టీసీ, పెట్రోల్ డీజిల్, లిక్కర్ సహా అన్ని ధరలూ పెరిగాయి. కానీ ప్రజల ఆదాయ పెరగలేదు. ఇలాంటి దుర్మార్గుడు ఉంటే.. మన బతుకులు చితికిపోతాయి. నమ్మిన వారి గొంతు కోసి, నట్టేట ముంచే వ్యక్తి జగన్ రెడ్డి. నా బీసీలు అంటూనే బీసీలకు చెందిన 30 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. నా ఎస్సీ అంటూ.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇదే నియోజకవర్గంలో అంబేద్కర్ ని అవమానించాడు. అడ్డుకున్న యువకులపై కేసులు పెట్టి జైల్లో పెట్టాడు. ఒక ఎమ్మెల్సీ దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపేసి డోర్ డెలివరీ ఇచ్చాడు. దళితులకు ఎవరికైనా పైసా ప్రయోజనం కలిగిందా? అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోందా? సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. కేంద్ర పథకాలు దూరం చేశారు. దళితులకు సబ్ ప్లాన్ పక్కాగా అమలు చేసే బాధ్యత నేను తీసుకుంటా. గోదావరి జిల్లాలో భవిష్యత్తులో ఎమ్మెల్సీ ఇచ్చి తీరుతా. శెట్టి బలిజలకు ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో అవకాశం కల్పించాం. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. మైనార్టీలకు ఇచ్చే రంజాన్ తోఫా, దుల్హన్ లాంటి పథకాలు ఎత్తేసి నా మైనార్టీ అంటాడు. కాపులకు జగన్ రెడ్డి ఏం న్యాయం చేశాడో చెప్పగలరా? రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తాని చెప్పిన జగన్ రెడ్డి కాపులకు పైసా ఖర్చు చేయలేదు. ఇలాంటి రాజకయాయాలు చేసే వారి మాటలు ఇంకా వింటామా? కాపులకు ఎవరేం చేశారో.. ప్రజలకు చెప్పే ధైర్యం ఈ వైసీపీ నేతలకు ఉందా? తెలుగుదేశం పార్టీకి బీసీలు కంచుకోట. కాపుల్లో కూడా పేదలు ఉన్నారనే లక్ష్యంతో కాపులకు న్యాయం చేశాం. అప్పులు చేసి పంచడం కాదు.. సంపద సృష్టించి, ఆదాయం పెంచి పేదలందరికీ పంచుతాను. ఇచ్చిన ప్రతి రూపాయిని రెట్టింపు చేసుకునేలా మార్గాలు చూపిస్తాను.

**11 సార్లు డీఎస్సీ టీడీపీ జరిపింది.. నువ్వేం చేశావ్ జగన్ రెడ్డీ**

డ్వాక్రా సంఘాలు తెచ్చి ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించింది తెలుగుదేశం. ఆస్తి హక్కు కల్పించింది ఎన్టీఆర్. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తెచ్చింది ఎన్టీఆర్. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెట్టి చదువుకునేలా ప్రోత్సహించింది తెలుగుదేశం. వంట గ్యాస్ ఇచ్చింది టీడీపీ. మరుగుదొడ్లు కట్టించి తోడుగా నిలిచింది తెలుగుదేశం. కొత్త బిచ్చగాళ్లు వచ్చి అంతా నేనే చేశానంటున్నాడు. నేనేం చేశానని ఈ సైకో అడుగుతున్నాడు. 8 సార్లు డీఎస్సీ ఇచ్చాను. ఎన్టీఆర్ 3 డీఎస్సీలు పెట్టారు. ఇప్పుడున్న టీచర్లలో 75% నేను నియమించిన వాళ్లే. ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ఒక్కటంటే ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదు. ఒక్క డీఎస్సీ పెట్టలేని, ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేని దద్దమ్మ నా గురించి మాట్లాడుతున్నాడు. తెలుగు జాతిని కాపాడే మహాశివుడ్ని నేను.

**ప్రజల జీవితాలు మార్చేలా సూపర్ సిక్స్ అమలు**

ఆడబిడ్డ నిధితో ప్రతి ఆడ బిడ్డకూ నెలకు రూ.1500 చొప్పున ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ ఇస్తాను. ఆదాయం పెంచడానికి మార్గాలు చూపిస్తాను. గతంలో రూపాయి రూపాయి పొదుపు చేయమన్నాను. రివాల్వింగ్ ఫండ్ ఇచ్చా. ఇప్పుడు ఆ సొమ్ము వేల కోట్లుగా చేరింది. తల్లికి వందనంతో బడికి వెళ్లే ప్రతి బిడ్డకూ ఏటా రూ.15 వేలు ఇస్తాను. ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటా. ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే బాధ్యత తీసుకుంటాను. ప్రతి మహిళకూ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తాను. మా చంద్రన్న ఇచ్చిన రైట్ ప్రకారం బస్సు ఎక్కుతున్నట్లు చెప్పి ధైర్యంగా బస్సు ఎక్కండి. యువగళం పేరుతో ప్రతి నిరుద్యోగికీ రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చే బాధ్యత నాది. తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతానని కాలర్ ఎగరేసి చెబుతున్నా. జాబు రావాలంటే బాబు రావాలనేది మా నినాదం. 40 రోజులు ప్రతి యువకుడూ పార్టీ కోసం పని చేయాలి. సైకిల్ ఎక్కి కదలండి. 175 అసెంబ్లీ అభ్యర్థులూ రాష్ట్రాన్ని రక్షించుకునే సైనికులు. 175 అసెంబ్లీ సీట్లు గెలవాలి. అన్నదాతకు ఏటా రూ.20 వేలు అందించి రైతే రాజు అనేలా తీర్చిదిద్దుతా. ఇంటింటికీ మంచినీరు అందిస్తా. పేదరికం లేని సమాజ నిర్మాణానికి పని చేస్తా. పేదరికం లేకుండా చేస్తా. పన్నుల బాదుడు ఉండదు. కరెంటు ఛార్జీలు పెంచం. నాణ్యమైన కరెంటు ఇస్తా. పచ్చగా ఉండే కొత్తపేటను జగ్గిరెడ్డి మాఫియా ముఠాలకు అడ్డాగా మార్చాడు. మేనమామను షాడో ఎమ్మెల్యేగా పెట్టుకుని బదిలీలు, కాంట్రాక్టర్లలో అవినీతికి పాల్పడుతున్నాడు. ప్రతి పేటలోనూ జగ్గిరెడ్డి మార్క్ అవినీతి కనిపిస్తోంది. లంకల్లో మట్టి మాఫియా, భూ కబ్జాలు, సెటిల్మెంట్లు, లే అవుట్లు వేయాలంటే కప్పం కట్టాల్సిన పరిస్థితి దాపురించింది. 250 ఎకరాల్లో పంట సాగు చేసినట్లు చెప్పి బీమా కొట్టేశాడు. ఐదేళ్లలో జగ్గి రెడ్డి చేసిన ఏకైక పెట్టుబడి మద్యం బార్. పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో వందల కోట్లు వెనకేసుకున్నాడు. పంట కాలువల్లో పూడిక తొలగింపూ చేతలేదు. భవన నిర్మాణ రంగం నాశనం చేశాడు. కాంట్రాక్టర్లను వేధిస్తున్నాడు. చిన్న కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి కల్పించాడు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించే బాధ్యత నాది. కొబ్బరిని గతంలో నాఫెడ్ ద్వారా కొనుగోలు చేశాం. అధికారంలోకి రాగానే కొబ్బరి ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటుకు చొరవ తీసుకుంటాను. పనులు చేసి చూపించే బాధ్యత నాది. ఓట్లు వేసే బాధ్యత ప్రజలు తీసుకోవాలి. బండారు సత్యానందరావు సీనియర్ నాయకుడు. ప్రజలంటే ఎంతో అభిమానం ఉండే వ్యక్తి. మరో వ్యక్తి యువకుడు, కోనసీమ ముద్దుబిడ్డ బాలయోగి వారసుడు. దళిత జాతికి వన్నె తెచ్చిన వ్యక్తి బాలయోగి వారసుడు. స్పీకర్ గా నియమించి అత్యున్నత గౌరవం కల్పించాను. ఏ నమ్మకంతో ఆ సీట్లో కూర్చోబెట్టానో.. అంతకు మించి న్యాయం చేసిన వ్యక్తి బాలయోగి. కోనసీమలో ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థుల్ని, ఎంపీగా గెలిపించండి. అభివృద్ధి చేసి చూపించే బాధ్యత నేను తీసుకుంటా. ఒక్క ఓటు తేడాగా పడినా.. మనకి భవిష్యత్ ఉండదని గుర్తుంచుకోవాలి. రాష్ట్రాన్ని కాపాడుకునే సైనికులుగా టీడీపీ జనసేన బీజేపీ కార్యకర్తలు పని చేయాలి. ప్రతి కార్యకర్తనూ ఆదుకునే బాధ్యత నేను తీసుకుంటా.





# 175 సీట్లు గెలవాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)

క్లీన్‌స్వీప్ చేసేందుకు విశేషంగా పనిచేయాలని, ఐదేళ్లుగా వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం చేసిన మంచిని, ప్రజలకు అందించిన సంక్షేమాన్ని, వివిధ రంగాల్లో తీసుకువచ్చిన గొప్ప సంస్కరణలను ప్రతి గడపకూ వివరించాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

**కుతుహలమ్మ కుమారుడు వైసిపిలో చేరిక**

గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నేత హరికృష్ణ వైయస్ఆర్ సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి ఉన్నారు. మాజీ మంత్రి కుతూహలమ్మ కుమారుడు హరికృష్ణ 2019లో టీడీపీ తరఫున గంగాధర నెల్లూరు నియోజకవర్గం నుంచి పోటీ చేశారు.

# కేరళలోని వాయనాడ్‌లో నామినేషన్ వేసిన రాహుల్ గాంధీ

**2019లో వాయనాడ్ ఎంపీగా గెలిచిన రాహుల్ గాంధీ**

**భారీ ఊరేగింపుతో నేడు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన రాహుల్**

**రాహుల్ వెంట సోదరి ప్రియాంక గాంధీ**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ నుంచి లోక్ సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. 2019లో ఆయన అమేథీ, వాయనాడ్ రెండు చోట్లా ఎంపీగా పోటీ చేయగా, అమేథీలో ఓడిపోయి, వాయనాడ్ లో గెలిచారు. రాహుల్ గాంధీ ఈసారి కేవలం వాయనాడ్ నుంచే బరిలో దిగుతున్నారు. ఈ నేపథ్యంలో, ఇవాళ ఆయన వాయనాడ్ లో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసేందుకు ఆయన భారీ రోడ్ షో నిర్వహించారు. వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు తరలి రాగా, కోలాహలంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి తరలి వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా రాహుల్ వెంట ఆయన సోదరి ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. నామినేషన్ వేసే ముందు జన సందోహాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తన చెల్లెలు ప్రియాంక గాంధీని ఎలా చూసుకుంటానో, వాయనాడ్ ప్రజలను కూడా తన కుటుంబ సభ్యుల్లాగే చూసుకుంటానని రాహుల్ అన్నారు. మీ ప్రతినిధిగా పార్లమెంటులో ఉండడం నాకు లభించిన గౌరవంగా భావిస్తాను అని తెలిపారు.



# సీట్లు.. పాట్లు..!

సమేతంగా ప్రచారం చేస్తున్నారు నల్లమిల్లి. ఇంటింటికి వెళ్లి తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. 42 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన నల్లమిల్లి కుటుంబాన్ని కాదని బయట వారికి ఏ విధంగా సీటు కేటాయిస్తారని టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండటంతో అధిష్టానం పునరాలోచనలో పడింది. చంద్రబాబుతో భేటీ సందర్భంగా నల్లమిల్లి నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరించినట్లు సమాచారం. వైసీపీకి ధీటుగా తాను అయిదేళ్లుగా పార్టీ తరపున పోరాటం చేస్తున్నానని..నియోజకవర్గంలో తనకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. బీజేపీ అభ్యర్థికి గెలుపు అవకాశాలు లేవని రామకృష్ణారెడ్డి వివరించినట్లు తెలుస్తోంది. సీటు వ్యవహారంపై కూటమి నేతలతో చర్చిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు బీజేపీ అనపర్తి సీటు వదులుకోవాలంటే అదే జిల్లాలో మరో స్థానం కోరుతున్నట్లు పార్టీ నేతల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థిగా ఇప్పటికే దాసరిపల్లి జయ చంద్రరెడ్డిని పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. అయితే ఈ సీటును బీజేపీకి కేటాయించాలని యోచిస్తున్నారు. అయితే రెండు పార్టీల అధిష్టానాలు ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. కడప ఎంపీ టికెట్ టీడీపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి కేటాయించింది పార్టీ అధిష్టానం. జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదినారాయణ రెడ్డికి టికెట్ ఇచ్చారు. కడప ఎంపీ స్థానం బీజేపీకి ఇచ్చి జమ్మలమడుగు అసెంబ్లీ టికెట్ టీడీపీ తీసుకోవడంపై సమాలోచనలు జరుగుతున్నాయి. వాస్తవానికి జమ్మలమడుగు టీడీపీ నుంచి టికెట్ ఆశించారు భూపేష్ రెడ్డి. టీడీపీ-బీజేపీ నేతల మధ్య చర్చలు ఫలిస్తే కడప ఎంపీగా బీజేపీ నుంచి ఆదినారాయణ రెడ్డి పోటీ చేయనున్నారు. జమ్మలమడుగు నుంచి భూపేష్ టీడీపీ క్యాండిడేట్ గా బరిలో నిలిచేలా చర్చలు సాగుతున్నాయి. తాజా ప్రతిపాదనకు బీజేపీ అంగీకరిస్తే మరో ఎంపీ సీటు బీజేపీకి పెరగనుంది. టీడీపీకి మరో అసెంబ్లీ సీటు దక్కనుంది. రైల్వే కోడూరు, పోలవరం అభ్యర్థుల మార్పుపై జనసేనలో కసరత్తు జరుగుతోంది. రైల్వే కోడూరులో భాస్కర రావు, పోలవరంలో బాలరాజును జనసేన అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. తాజాగా రైల్వే కోడూరులో ఇండిపెండెంట్ సర్పంచ్ శ్రీధర్ కు టికెట్ కేటాయించే యోచనలో పవన్ ఉన్నారని సమాచారం. పిఠాపురంలో పవన్ సమక్షంలో జనసేనలో చేరారు శ్రీధర్. పోలవరంలో కూడా అభ్యర్థి మార్పుకు జనసేన కసరత్తు చేస్తోంది. టీడీపీ నుంచి పోలవరం సీట్ కోసం బోరగం శ్రీనివాస్ పోటీపడుతున్నారు. టికెట్ ఇస్తే పార్టీ మారటానికి సిద్దంగా ఉన్నారు టీడీపి నేత సూర్య చంద్రరావు. దీనిపై జనసేన అధిష్టానం అంతిమ నిర్ణయం తీసుకోలేదు.అవనిగడ్డలో టీడీపి నేత మండలి బుద్ద ప్రసాద్ కు టికెట్ ఖరారు చేశారు. అయితే టీడీపీ నేతకు టికెట్ ఇవ్వడంపై జనసేన నేతలు మండిపడుతున్నారు. బుద్ద ప్రసాద్ కు టికెట్ ఇస్తే రాజీనామా చేస్తామని జనసేన నేతలు ఇప్పటికే అల్టిమేటం ఇచ్చారు. దీంతో ఇక్కడ అసంతృప్తులను బుజ్జగించడం జనసేన అధిష్టానానికి కత్తిమీద సాములా మారింది. మే 13న ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇంకా సీట్లు, అభ్యర్థుల మార్పులపై చర్చలు జరుగుతుండటంపై మూడు పార్టీల శ్రేణుల్లో అసహనం వ్యక్తమౌతోంది.

# ఎడిటర్ వాయిస్

## సంజయ్‌కి బెయిల్.. ఆప్‌లో ఆశలు..

%ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, సీబీఐల పేర్లు చాలా కాలం కిందటి వరకూ ఎవరికీ తెలియవు. ఆదాయం పన్ను (ఐటి) సోదాల గురించి మాత్రమే తెలుసు. గడిచి న కొద్ది సంవత్సరాలుగా ఈడీ, సీబీఐ తనిఖీలు,సోదాల గురించిన వార్తలు దాదాపురోజూ వస్తున్నాయి. యూపీ ఏ హయాంలో సీబీఐ దాడులు ఎక్కువగా జరిగేవి. రాజకీయ ప్రత్యర్థులను వేధించేందుకు సీబీఐని అధికా రంలో ఉన్న వారు తరచూ ఉసిగొల్పుతున్నారని సాక్షా త్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

ఇప్పుడు ఈడీని అదే మాదిరిగా ప్రయోగిస్తున్నారు. ఈవిషయాన్ని బీజేపీయే తర పార్టీలు దాదాపు రోజూ ఆరోపిస్తూనే ఉన్నాయి. సుప్రీంకోర్టు స్వయంగా ఆ వ్యాఖ్య చేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఎంపీ సంజయ్ సింగ్‌ని ఆరు మాసాలుగా జైలులో ఉంచడానికి తగిన కారణాలేమిటని ఈడీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఢిల్లి లిక్కర్ కేసులో మద్యం సిండికేట్ నుంచి లంచం తీసుకున్నారన్న ఆరోపణకు గురైన ఆయన వద్ద ఒక్క పైసా కూడా లభించనప్పుడు ఆరు మాసాలుగా ఆయనను జైలులో ఎలా ఉంచారని%ొా% ఈడీ అధికారులను జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. ధర్మాసనం వేసిన ప్రశ్న ఆప్ నాయకులకే కాకుండా, దేశంలో ఈడీ దాడుల బాధితు లందరికీ ఊరట కలిగించింది. సర్వోన్నత న్యాయస్థానం తమ బాధలను గమనంలోకి తీసుకుందనీ,ఇక తమకు న్యాయం జరుగుతుందన్న ఆశలు వారిలో మొలకెత్తా యి. ఈడీ దాడులు, కస్టడీ, జైలుకి పంపడం వంటివి తప్ప పత్రికల్లో అసలు వార్తలేవీ లేవన్నంతగా ఇటీవల దాడులు జరుగుతున్నాయి.

అవినీతిని కూకటి వేళ్ళతో పెకలించాలని నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం కంకణం కట్టుకున్న మాట నిజమే. దానిని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు. అయితే, ఈ దాడులు ఏకపక్షంగా సాగుతున్నాయన్న ఆరోపణలు అదే సందర్భంలో వస్తున్నాయి. ఢిల్లిలో రామలీలా మైదానంలో జరిగిన ర్యాలీలో ప్రధానాంశం ఇదే. ఈడీ బాధితులైన రాజకీయ నాయకులంతా కలిసి ఈ ర్యాలీని నిర్వహించా రు. వీరిలో ఆర్‌జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ ప్రసం గం అందరినీ ఆకర్షించింది. ఆర్‌జేడీ వ్యవస్థాపకుడు లాలూ, ఆయన భార్య రబ్డిదేవి, కుటుంబ సభ్యులంతా ఈడీ, సీబీఐ బాధితులే. రాజకీయ ప్రత్యర్థులను వేధించ డానికి మోడీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ దాడులను జరిపి స్తోందన్న అభిప్రాయం దేశవ్యాప్తంగా అందరిలోనూ ఉంది. ఆప్‌నాయకులను ప్రత్యేకించి ఈడీ టార్గెట్ చేయ డం వెనుక రాజకీయ ప్రయోజనం ఉందన్న ఆరోపణలు వచ్చాయి.

ఆప్ కన్వీనర్, ఢిల్లి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పార్టీ పెట్టిన స్వల్ప కాలంలోనే ఢిల్లి లోనే కాక, పొరుగు రాష్ట్రాల్లో శాఖలను ఏర్పాటు చేసి, బీజేపీకి ప్రత్యామ్నా యంగా పార్టీని పటిష్టం చేశారు. దాంతో ఆప్ ఢిల్లికే పరి మితం కాక పంజాబ్‌లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిం ది. గుజరాత్ అసెంబ్లి ఎన్నికల్లోనూ బీజేపీకి గట్టి పోటీ ఇచ్చింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కనీసం మూడు నాలుగు రాష్ట్రాల్లో బీజేపీని దెబ్బతీయగల స్థాయికి ఆప్ ఎదిగింది. కేజ్రీవాల్‌ని ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంచడం కోసమే ఆయన రిమాండ్‌ని పొడిగించారని ఆప్ నాయకులు ఆరోపిస్తున్నారు.

ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తర్వాత రాజకీయ పార్టీలకు ప్రతి రోజూ కీలకమైనదే. ఈ దాడులు, రిమాండ్లు తమ పార్టీల ప్రచార వ్యవధిని దెబ్బతీస్తాయన్న ఆందోళన రాజకీయ పార్టీల్లో ఉండటం సహజమే. పైగా, లిక్కర్ కుంభకోణం ఇప్పుడే కొత్తగా బయటపడింది కాదు. సంజయ్ సింగ్ అరెస్టునే తీసుకుంటే, గత అక్టోబర్ కన్నా ముందు నుంచి సాగుతున్నదే. కేజ్రీవాల్ అరెస్టు కూడా అనివార్యమనీ, ఏదో ఒక రోజు ఆయనను అరెస్టు చేయవచ్చని అనుకుం టున్నదే. ఎన్నికల షెడ్యూలు విడుదలైన తర్వాత ఆయన ను అరెస్టు చేయడం వల్ల ఆప్ నాయకుల ఆరోపణలకు బలం చేకూరుతోంది. రానున్న కొన్ని రోజుల్లో తనతో సహా నలుగురిని అరెస్టు చేయవచ్చని కేజ్రీవాల్‌కి అధికా ర ప్రతినిధిగా వ్యవహరిస్తున్న ఢిల్లి%ఎ% మంత్రి అతిశీ ఆందో ళన వ్యక్తం చేశారు. ఆప్‌ని పూర్తిగా తుడిచి పెట్టడమే లక్ష్యంగా బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. అయితే, తమ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తుందన్న ధీమాను ఆమె వ్యక్తం చేశారు. తీహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణిస్తోందనీ, ఆయన షుగర్ లెవెల్స్ బాగా పడిపోయాయని ఆప్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం ఆయన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కుని వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆప్ నాయకులే కాకుండా, ప్రతిపక్షాలు సైతం కోరుతున్నాయి. సంజయ్ సింగ్‌కి బెయిల్ రావడంతో ఆప్ పార్టీ మరింత ఉత్సా హంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనవచ్చు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# హెల్త్ వాయిస్

## ఇవి తింటే భయంకర జబ్బులు ఎన్నటికీ రావు?

బొప్పాయి పండు మాత్రమే కాదు బొప్పాయి ఆకులను ఆయుర్వేదంతో సహా అనేక రకాల ఔషధాలలో ఉపయోగిస్తారు. ఈ ఆకును డెంగ్యూ నివారణగా కూడా ఉపయోగించవచ్చు. ఈ ఆకు క్యాన్సర్, యాంటీ డయాబెటిక్, న్యూరోప్రొటెక్టివ్ వంటి వ్యాధులతో పోరాడే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో నిండి ఉంటుంది. బొప్పాయి ఆకులలోని పోషకాలు శరీరాన్ని ఎలాంటి వ్యాధి బారిన పడకుండా కాపాడతాయి. బొప్పాయి ఆకులను ఆసియా దేశాలలో ఎన్నో వ్యాధుల చికిత్సలో ఉపయోగిస్తున్నారు. పచ్చి, పండిన బొప్పాయి రెండూ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అయితే బొప్పాయి ఆకుల్లో కూడా రకరకాల ఔషధ గుణాలు ఉన్నాయి. బొప్పాయి ఆకుల రసాన్ని తాగడం వల్ల అనేక వ్యాధులు దూరమవుతాయి. బొప్పాయి పండులో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్ని



ఉంటాయో, దాని ఆకులలో కూడా అదే స్థాయిలో ఔషధ గుణాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బొప్పాయి ఆకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. అయితే బొప్పాయి ఆకుల రసాన్ని ఆయుర్వేద వైద్యుల సలహా మేరకు తీసుకోవాలి. ఎందుకంటే బొప్పాయి ఆకు రసం శరీరంలోని కొన్ని భాగాలకు ప్రమాదకరం. బొప్పాయి ఆకులలో గ్లైకోసైడ్లు, ఫ్లేవనాయిడ్స్, ఆల్కలాయిడ్స్, సపోనిన్లు, ఫినోలిక్ సమ్మేళనాలు, అమైనో ఆమ్లాలు, లిపిడ్లు, కార్బోహైడ్రేట్లు, ఎంజైములు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అలాగే గుడ్డులోని తెల్లసొనను ఖచ్చితంగా తినండి. ఎందుకంటే ఇది తినడం వల్ల కొలెస్ట్రాల్ పెరగదు. మంచి మొత్తంలో ప్రోటీన్ కూడా లభిస్తుంది. ఇది గుండెపోటు ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తుంది. సాల్మన్ ఫిష్ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటుంది. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు.. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి మరియు రక్తంలో ట్రైగ్లిజరైడ్‌ల సంఖ్యను తగ్గిస్తాయి. దీని కోసం, మీరు టమోటాలు, కేపర్లు, నువ్వులు వంటి ఇతర ఆహారాలతో కాల్చి సాల్మన్‌ను తినవచ్చు. ఇది ఆరోగ్య కోణం నుండి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆరెంజ్ రసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దానిలో ఫైబర్ ఫుడ్ లతో కలిపి తినడం మంచిది. తద్వారా మీకు పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. దీంతో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీని జ్యూస్ చేసి తాగితే ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయి.

## దగ్గు, కఫం చిటికెలో తగ్గే టిప్స్?

దగ్గుతో బాధపడే వారు నీటిలో తులసి ఆకులు వేసి మరిగించాలి. తరువాత ఈ నీటిని వడకట్టి అందులో తేనె వేసి కలిపి తీసుకోవాలి. దగ్గు, కఫాన్ని తగ్గించడంలో తులసి ఆకుల టీ చక్కగా పని చేస్తుంది. వెల్లుల్లి రెమ్మలను నోటిలో వేసుకుని నమలడం అలాగే వెల్లుల్లిని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని తీసుకోవడం వల్ల దగ్గు సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. వెల్లుల్లిలో ఉండే యాంటీ మైక్రోబయాల్ లక్షణాలు ఇన్ఫెక్షన్ ను తగ్గించడంలో మనకు సహాయపడతాయి. అలాగే రాత్రి నిద్రపోయే ముందు తల కింద ఎత్తైన తలగడను ఉంచి నిద్రపోవాలి. లేదా తలవైపు మంచం ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయడం వల్ల రాత్రిపూట దగ్గు రాకుండా ఉంటుంది. అలాగే దగ్గు, ఛాతిలో అసౌకర్యం, కఫం వంటి సమస్యలతో బాధపడే వారు వేడిపాలల్లో పసుపు కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల పసుపులో ఉండే యాంటీ ఇన్



ఫ్లామేటరీ లక్షణాలు సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. దగ్గు, కఫం వంటి సమస్యలతో బాధపడే వారు అల్లం టీని తీసుకోవడం మంచిది. నీటిలో అల్లం ముక్కలు వేసి మరిగించి తీసుకోవాలి.

అల్లంలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు దగ్గు, ఛాతిలో, గొంతులో అసౌకర్యం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. దగ్గు, కఫం వంటి సమస్యలతో బాధపడే వారు వేడి నీటిలో యూకలిప్టస్ నూనెను వేసి ఆవిరి పీల్చాలి. ఇలా చేయడం వల్ల దగ్గు, కఫం వంటి సమస్యల నుండి తక్షణ ఉపశమనం కలుగుతుంది. దగ్గు, గొంతుమంట వంటి వాటితో బాధపడే వారు గోరువెచ్చని నీటిలో ఉప్పు వేసి కలపాలి. ఈ నీటిని గొంతులో పోసుకుని పుక్కిలించాలి. రోజుకు 4 నుండి 5 సార్లు ఇలా చేయడం వల్ల గొంతు మంట, నొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి. దగ్గుతో బాధపడే వారు గోరువెచ్చని నీటిలో తేనె, నిమ్మరసాన్ని సమానంగా వేసి కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల ఛాతిలో పేరుకుపోయిన శ్లేష్మం తొలగిపోతుంది. ఇటువంటి సమస్యలకు చాలా మంది మందులు వాడుతూ ఉంటారు. మందులకు బదులుగా ఇంటి చిట్కాలను వాడడం వల్ల ఈ సమస్యల నుండి చక్కటి పరిష్కారం లభిస్తుంది. అలాగే ఈ చిట్కాలను వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

## వేడి నీటిని తాగడం వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు?

**వేడి నీటిని తాగడం వల్ల మనం చాలా రకాల అనారోగ్య సమస్యల నుండి చాలా సులభంగా బయటపడవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ వేడి నీటిని అసలు ఎవరు తాగాలి..? వేడి నీటిని తాగడం వల్ల ఏయే అనారోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు? పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.**



వేసవికాలం తప్ప మిగిలిన అన్ని కాలాల్లో నీటిని వేడి చేసి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. అలాగే మలబద్దకం సమస్యతో బాధపడే వారు కూడా రోజూ ఉదయం గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల సుఖ విరోచనం అవుతుంది. అలాగే కొందరిలో రోజూ ఉదయం పూట మాత్రమే గొంతు పట్టేసినట్టుగా ఉంటుంది. అలాంటి వారు కూడా గోరువెచ్చని నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే గ్యాస్ సమస్యతో బాధపడే వారు కూడా వేడి నీటిని తాగడం వల్ల చక్కటి ఉపశమనం కలుగుతుంది. నీటిని గోరువెచ్చగా చేసుకుని కాఫీ తాగినట్టు కొద్ది కొద్దిగా తాగడం వల్ల గ్యాస్ త్వరగా బయటకు పోతుంది.

నీళ్ల విరోచనాలతో బాధపడే వారు, వాంతులతో బాధపడే వారు, గొంతు ఇన్ఫెక్షన్ తో బాధపడే వారు, టాన్సిల్స్ సమస్యతో బాధపడే వారు, సైనస్ సమస్యతో బాధపడుతున్నప్పుడు నీటిని కాచి మరిగించి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. మనం తాగే నీటిలో ఉండే క్రిములు నేరుగా ఇన్ఫెక్షన్ కు గురి అయిన భాగాల మీద దాడి చేసి సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. కనుక ఇటువంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు నీటిని మరిగించి నిల్వ చేసుకోవాలి. అలాగే ఈ నీటిని మరలా తాగేటప్పుడు వేడి చేసుకుని తాగాలి.

నీటిని తాగినప్పుడల్లా ఇలా వేడి చేసుకుని తాగడం వల్ల సమస్యల నుండి చక్కటి ఉపశమనం కలుగుతుంది. ముఖ్యంగా గొంతు ఇన్ఫెక్షన్, సైనస్, టాన్సిల్స్, నీళ్ల విరోచనాలు వంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు వేడి నీటిని కప్పులో పోసుకుని కాఫీ తాగినట్టు తాగాలి. ఇలా తాగడం వల్ల సమస్యలు త్వరగా తగ్గుతాయి. వీటితో పాటు ప్రేగు పూతలు, అల్సర్లు, ఆస్థమా, తుమ్ములు వంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు నీటిని గోరువెచ్చగా చేసుకుని తాగడం మంచిది. అలాగే గ్యాస్ సమస్యతో బాధపడే వారు కూడా వేడి నీటిని తాగడం వల్ల చక్కటి ఉపశమనం కలుగుతుంది.

# బిజినెస్ వాయిస్

## భారీగా పెరిగిన బంగారం,వెండి ధరలు..

ఈ మధ్య ధరలు పరుగులు పెడుతున్నాయి. ఇవాళ మార్కెట్ లో బంగారం ధరలు, వెండి ధరలు భారీగా పెరిగాయి. బుధవారం బంగారం ధరలు 760లకు పై పెరగ్గా, వెండి ధరలు 2వేలకు పై పెరిగింది. %22 క్యారెట్ల బంగారం ధర రూ. 64,100 ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.69,870 ఉంది.. ఇక వెండి ధర కిలో 84,000 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.64,100, 24క్యారెట్ల గోల్డ్ ధర రూ.69,870 లుగా ఉంది. ఇక వెండి విషయానికొస్తే.. హైదరాబాద్ లో 84,000 వద్ద కొనసాగుతుంది.



## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**27 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్**

**18 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ**

**2.60 శాతం పడిపోయిన నెస్లే ఇండియా షేరు విలువ**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు నష్టపోయాయి. ఈరోజు మార్కెట్లు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా ఎలాంటి సానుకూలతలు లేకపోవడం మార్కెట్లపై ప్రభావం చూపింది. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 27 పాయింట్లు నష్టపోయి 73,876కు పడిపోయింది. నిఫ్టీ 18 పాయింట్లు కోల్పోయి 22,434 వద్ద స్థిరపడింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**
ఎన్టీపీసీ (1.97%), టెక్ మహీంద్రా (1.75%), టీసీఎస్




(1.67%), భారతి ఎయిర్ టెల్ (1.41%), బజాజ్ ఫైనాన్స్ (1.38%).

**టాప్ లూజర్స్:**
నెస్లే ఇండియా (-2.62%), కోటక్ బ్యాంక్ (-1.43%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (-1.35%), టైటాన్ (-1.16%), బజాజ్ ఫిన్ సర్వ్ (-1.08%).

## యాపిల్ ఐఫోన్, మ్యాక్ బుక్, ఐప్యాడ్ యూజర్లకు భారత ప్రభుత్వం సెక్యూరిటీ వార్నింగ్

**సాఫ్ట్ వేర్ లో లోపాన్ని గుర్తించిన ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం**
**దీనివల్ల హ్యాకర్లు యాపిల్ డివైస్లలోకి రిమోట్ యాక్సెస్ ద్వారా చొరబడే ప్రమాదం**
**వెంటనే సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేసుకోవాలని సూచన**



ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం (సెర్ట్ ఇన్) తాజాగా భారత్ లోని యాపిల్ ఉత్పత్తుల యూజర్లకు భారీ సెక్యూరిటీ వార్నింగ్ జారీ చేసింది. యాపిల్ డివైస్లలో 'రిమోట్ కోడ్ ఎగ్జిక్యూషన్ వల్నరబులిటీ'ని గుర్తించామని.. ఇది యూజర్ల డివైస్లు హ్యాకర్ల బారిన పడేందుకు దారితీయొచ్చని హెచ్చరించింది. దీనివల్ల హ్యాకర్లు యాపిల్ డివైస్లలోకి రిమోట్ యాక్సెస్ ద్వారా చొరబడి నిర్దేశిత లక్ష్యంపై 'అర్బిట్రరీ కోడ్'ను అమలు చేసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. సాఫ్ట్ వేర్ లోని భద్రతా లోపం యాపిల్ డివైస్ ల యూజర్లను హ్యాకర్లు ఓ ప్రత్యేక లింక్ లోకి వెళ్లేలా బురిడీ కొట్టించవచ్చని.. తద్వారా రిమోట్ పద్ధతిలో డివైస్ పై దాడి చేసేందుకు అవకాశం హ్యాకర్లకు లభించొచ్చని సెర్ట్ ఇన్ తెలిపింది.

**ఈ వెర్షన్లతో కూడిన యాపిల్ డివైస్లకే అధిక ముప్పు**

1. సెర్ట్ ఇన్ హెచ్చరికల ప్రకారం 17.4.1 కన్నా ముందు వెర్షన్ గల ఐవోఎస్ , ఐప్యాడ్ ఓఎస్ ల పై పనిచేసే యాపిల్ ఐఫోన్, ఐప్యాడ్ డివైస్ లు హ్యాకింగ్ కు గురికావొచ్చు. 2. ఐఫోన్ 10ఎస్ తర్వాత వచ్చిన అన్ని ఐఫోన్లు, ఐప్యాడ్ ప్రో 12.9 ఇంచ్ సెకండ్ జనరేషన్ ఆపై వెర్షన్లు, ఐప్యాడ్ ప్రో 10.5 ఇంచ్, ఐప్యాడ్ ప్రో 11 ఇంచ్ ఫస్ట్ జనరేషన్ ఆపైన వెర్షన్లవి, ఐప్యాడ్ ఎయిర్ జెన్ 3 ఆ తర్వాత వెర్షన్లు, ఐప్యాడ్ జెన్ 6 ఆపై వెర్షన్లు, జెన్ 5 తర్వాత వచ్చిన ఐప్యాడ్ మినీ వెర్షన్లు. 3. అలాగే 16.7.7 అప్ డేట్ కు ముందు వచ్చిన ఐవోఎస్ , ఐప్యాడ్ వెర్షన్లు సైతం హ్యాకింగ్ ముప్పు ఎదుర్కోవచ్చని సెర్ట్ ఇన్ తెలిపింది. 4. ఐఫోన్ 8, ఐఫోన్ 8 ప్లస్, ఐఫోన్ 10, ఐప్యాడ్ జెన్ 5, ఐప్యాడ్ ప్రో 9.7 ఇంచ్, ఐప్యాడ్ ప్రో 12.9 ఇంచ్ జెన్ 1లో ఈ వెర్షన్ ఉందని వివరించింది. 5. వీటితోపాటు 17.4.1 కన్నా ముందు వచ్చిన యాపిల్ సఫారీ వెర్షన్స్ (అంటే మ్యాక్ ఓఎస్ మాంట్రే, మ్యాక్ ఓఎస్ వెంట్యూరాలలో) కూడా ముప్పు బారిన పడే అవకాశం ఉందని సెర్ట్ ఇన్ తెలిపింది. 6. అలాగే మ్యాక్ బుక్ యూజర్లు (13.6.6 కన్నా ముందు వచ్చిన మ్యాక్ ఓఎస్ వెంట్యూర్ వెర్షన్లు), మ్యాక్ ఓఎస్ సోనోమా వెర్షన్లు (14.4.1 కన్నా ముందువి) కూడా ముప్పు ఎదుర్కోవచ్చని పేర్కొంది. 7. ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్ బుక్ లతోపాటు విజన్ ప్రో హెడ్ సెట్ యూజర్లు (1.1.1 కన్నా ముందు వెర్షన్లు) కూడా హ్యాకింగ్ బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

**యాపిల్ డివైస్ లను కాపాడుకోవాలంటే ఏం చేయాలి?**

మీ యాపిల్ డివైస్ లన్నీ భద్రంగా ఉండాలంటే ఈ చర్యలు వెంటనే తీసుకోండి. 1. ముందుగా ఎటువంటి భద్రతా లోపాలు తలెత్తకుండా ఉండేందుకు యాపిల్ ఐఓఎస్ , ఐప్యాడ్ వోఓఎస్ డివైస్ల సాఫ్ట్ వేర్ ను తాజా వెర్షన్లకు అప్ డేట్ చేసుకోండి. 2. యాపిల్ అందించే సెక్యూరిటీ ప్యాచెస్ ను డివైస్ లకు వర్తింపజేయండి. 3. డివైస్ లను నెట్ వర్క్ లకు కనెక్ట్ చేసేటప్పుడు భద్రమైన కనెక్షన్లనే ఎంచుకోండి. 4. పబ్లిక్ వైఫై నెట్ వర్క్ లు లేదా భద్రంకాదని భావించే నెట్ వర్క్ లను ఎంచుకోకండి. దీనివల్ల హ్యాకింగ్ ముప్పు వీలైనంత తగ్గించొచ్చు. 5. టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ను అదనపు భద్రతా ఫీచర్ కింద ఎనేబుల్ చేసుకోండి. 6. యాప్స్ లేదా సాఫ్ట్ వేర్ ను డౌన్ లోడ్ చేసుకొనేటప్పుడు యాపిల్ యాప్ స్టోర్ వంటి సురక్షితమైన సోర్స్ లనే ఎంపిక చేసుకోండి. 7. డేటా నష్టాన్ని లేదా భద్రతా లోపాలను లేదా సిస్టమ్ ఫెయిల్యూర్లను నివారించేందుకు తరచూ మీ డేటాను భద్రపరుచుకోండి. 8. సెర్ట్ ఇన్ లేదా యాపిల్ వంటి నమ్మదగిన సంస్థలు అందించే సెక్యూరిటీ అలర్ట్ ల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోండి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 04 ఏప్రిల్ 2024

04

www.viswamvoice.com


# కోనసీమ జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో ఏలూరు రేంజ్ ఐజీ సమావేశం.!

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
సార్వత్రిక ఎన్నికల-2024 దృష్ట్యా ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి అశోక్ కుమార్, ఐపీఎస్.పర్యవేక్షణలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్, ఐపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసు కార్యాలయం నందు గల కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీస్ - డిఎస్పి స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితముగా పాటించాలని మరియు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు సమర్ధవంతముగా, నిష్పక్షపాతముగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించేందుకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలి అని అధికారులకు సూచించారు.

ఎన్నికల నోటిఫికేషన్ జారీ నుండి పోలింగ్ వరకు చేపట్టాల్సిన రోజు వారి విధులపై చెక్ లిస్ట్ తయారుచేసి, ఆ చెక్ లిస్టు ప్రకారం కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, అందుకనుగుణంగా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.

అంతర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల చెక్ పోస్ట్ బలోపేతంకు సమన్వయం అవసరమన్నారు. జిల్లాలో 6 జిల్లా చెక్ పోస్టులు, ఒక అంతరాష్ట్ర చెక్ పోస్ట్ నందు సీజర్స్ ముఖ్యమన్నారు. చెక్ పోస్టులలో సిబ్బంది 24 గంటలు వాహనాలు తనిఖీ చేస్తూ అక్రమంగా తరలించే మద్యం, నగదును సీజ్ చేయాలని సూచించారు.
గత సార్వత్రిక ఎన్నికల సంబంధిత కేసులు పై ప్రత్యేక దృష్టి సారించాలని, గత ఎన్నికల్లో గొడవలలో పాల్గొన్న ముద్దాయిలు, రౌడి షీటర్లను మరియు ట్రబుల్ మాంగర్స్ అందరినీ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు బైండోవర్ చెయ్యాలని ఆదేశించారు. మరియు అన్ని లైసెన్స్ తుపాకులను 2024 సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా డిపాజిట్ చెయ్యించాలని సూచించారు.

?? పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బ్యారికేడింగ్ ఏర్పాటు చెయ్యాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేలా రెవిన్యూ అధికారులతో కలసి సమన్వయముతో పనిచేయాలని సూచించారు.



సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో సోషల్ మీడియా ప్రాధాన్యత ముఖ్యమైనది అని జిల్లాలో సోషల్ మీడియా ట్రోలింగ్స్ , తప్పుడు వార్తలు వ్యాప్తికి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.
సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో అధికారులు మరియు సిబ్బంది ఎలక్షన్ సమయం లో సమర్ధవంతముగా, నిష్పక్షపాతముగా, నిబద్ధతతో కష్టపడి పని చేసి, ఎన్నికలలో ఎటువంటి గొడవలు జరగకుండా, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రజాశాంతికి భంగం కలగకుండా, శాంతి భద్రతల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఎన్నికల సమయంలో పాటించవలసిన నియమ నిబంధనల ఖచ్చితంగా పాటించి జిల్లా పోలీసులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.
సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో ఎన్నికలు సజావుగా సాగించాలన్న తలంపుతో ఎలక్షన్ కమీషన్ ఆదేశాలతో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం నకు వచ్చిన కేంద్ర బలగాల (సీ.ఐ.ఎస్.ఎఫ్) సిబ్బందితో ఐజీ జి.వి.జి అశోక్ కుమార్, ఐపీఎస్ మరియు జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్, ఐపీఎస్ అమలాపురం ఎస్.కే.బి.ఆర్ కాలేజీ ప్రాంగణం లో సంభాషించి(ఇంట్రాక్ట్) ఎన్నికల దృష్ట్యా వారు చేయాల్సిన విధుల గురించి వివరించి వారి యోగక్షేమాలు కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంనందు జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ ఐపిఎస్, అడిషనల్ ఎస్పీ ఎస్.ఖాదర్ బాషా, డి.ఎస్.పి లు ఎమ్ మహేశ్వర రావు, బి. రామ కృష్ణ, కె.వి . రమణ, %%.గోవింద రావు, ట్రైనీ డిఎస్పి విష్ణు స్వరూప్, ఎ అర్ డి ఎస్పీ పి.విజయ సారధి, ఎస్బి ఇన్స్పెక్టర్ వి.శ్రీనివాస్, బి.రాజశేఖర రావు, డి సి అర్ బి ఇన్స్పెక్టర్ ఎమ్. అప్పలనాయుడు, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర రావు మరియు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిరుప్రాయం సేవలు అమోఘం

### ఉండేది మండల కేంద్రంలో, సేవలు మాత్రం రాష్ట్రస్థాయిలో

### ఆకుపాటిని ఘనంగా సన్మానించిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**విశ్వం వాయిస్ కనిగిరి/ పామూరు ఏప్రిల్ 3**
కేవలం 30 సంవత్సరాల చిరుప్రాయంలోనే తన సేవలను ఇతర రాష్ట్రాల ప్రఖ్యాత యూనివర్సిటీ ఐన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ గుర్తించేలా ఆకుపాటి వెంకటేష్ ఎదగడం పామూరు పట్టణానికి ఒక శుభ పరిణామంగా చెప్పవచ్చని కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక శ్రీ పద్మావతి అతిథి గృహం నందు సూర్యచంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్ ఆధ్వర్యంలో పలువురు పట్టణ ప్రముఖుల సమక్షంలో ఆకుపాటి వెంకటేష్ కు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ హోదాల్లో ఉన్న పలువురు పట్టణ ప్రముఖులు, పలువురు వైద్యులు, వివిధ రంగాల్లో నిపుణులైన పుర ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వెంకటేష్ ని ఘనంగా సన్మానించిన డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ వెంకటేష్ రాజకీయంగా ఎదుగుతూనే, సామాజిక కార్యక్రమాల్లో, పేద ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒక ఉన్నత స్థానానికి చేరుకున్నాడని ఆయన కొనియాడారు. ఇలాంటి చురుకైన వ్యక్తులు తెలుగుదేశం లో కొనసాగడం తనకు ఇంకా సంతోషకర విషయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఆకుపాటి వెంకటేష్ ఉన్నత స్థానానికి చేరుకుంటాడని, తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా అతని ఉంటాయని డాక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా నరసింహారావు, దర్శి రాము, పువ్వాడి వెంకటేశ్వర్లుబెంగళూరు, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ గద్దె ఏడుకొండలు, ఆకుపాటి రమణయ్య, దర్శి మనోహర్, కోడిగుంపల నాయిబ్ రసూల్, తడికమల్ల సుబ్బారావు, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, నీరు కట్టు నాయబ్ రసూల్, పిడుగు శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, వాయినేని రాఘవ, సాంబయ్య, కావిటి సుబ్బయ్య, షేక్ కాజా రహమతుల్లా, సరాబు చంద్ర, షేక్ మాచర్ల రెహ్మాన్, ఆర్ఆర్ రఫీ, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు

**- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు నచ్చి మరోసారి సీఎంగా జగన్మోహన్ రెడ్డిని చూసేందుకు నియోజకవర్గంలో టీడీపీ, జనసేన నుంచి భారీగా వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, కాకినాడ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ మండలం సర్పవరంకు చెందిన పలువురు టీడీపీ, జనసేన నుంచి కన్నబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆ గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ శ్రీ పుల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో టిడిపి గ్రామపార్టీ ప్రెసిడెంట్ వాసంశెట్టి పోతురాజు, టిడిపి గ్రామ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ సవరం చిట్టిబాబు, టిడిపి మాజీ ఎం.పి.టి.సి సభ్యులు కాళ్ళ శ్రీనివాస్ లు చేరడంతో వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు.

# ప్రజాగ్రహంలో వైసీపీ గల్లంతు కావడం ఖాయం

**- టీడీపీ కోఆర్డినేటర్ సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వ విధ్వంస విధానాలపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహంలో ఆ పార్టీ గల్లంతవడం ఖాయమని టీడీపీ కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి అన్నారు. బుధ వారం మండలంలోని స్వామి నగర్ లో ఉమ్మడి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ తనయుడు పంతం సందీప్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, మాజీ జడ్పిటిసి నురుకుర్తి వెంకటేశ్వరరావులతో కలిసి వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరించి గాజుగ్లాసు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిని ఐదేళ్లు వెనక్కి పంపించిన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేద్దామని పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారని ప్రజలపై ఎడాపెడా పన్నుల భారం మోపారని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మీ అందరికీ అండగా ఉంటామని, ప్రతీ ఒక్కరూ జనసేన విజయం కోసం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు ఎలగా లోవరాజు, కొమిరిశెట్టి నర్సింగరావు, దొమ్మేటి వెంకట రమణ, చల్మాజీ, పడమటి వీరబాబు, కాళా శ్రీను, మట్టా ప్రకాష్ గౌడ్, గంటా రమణ, మద్దూరి స్వామి, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల త్రిమూర్తులు గాయత్రి, దూడల సత్యనారాయణ, రాము, పాపారావు, రెడ్డి, కరెడ్ల గోవిందు, నున్న శంకర్రావు, వెలుదూటి లక్ష్మీనారాయణ (మున్నా) ఎలమంచిలి భాస్కర్, కనపర్తి చిన్నా, బొమ్మి దేవి సత్యనారాయణ, కంచిమేను రమణ, ప్రకాష్, శంకర్, ఎలగా రంగా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు కల్పించి చరిత్రలో నిలిచిపోతాను

**సాగునీరు,త్రాగునీరు, విద్యా,వైద్యం,ఉద్యోగాలు : జ్యోతుల నెహ్రూ**



**విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా గండేపల్లి జగ్గంపేట నియోజకవర్గానికి సాగునీరు త్రాగునీరు విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి చరిత్రలో నిలిచిపోయే పనులు చేస్తానని గండేపల్లి మండలం మురారి గ్రామంలో చైతన్య రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించిన జ్యోతుల నెహ్రూ.అడుగడుగునా జన నిరాజనాలతో మహిళల మంగళ హారతులతో నెహ్రూకు ఘన స్వాగతం పలికారు.ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గండేపల్లిలో లిఫ్టు ఏర్పాటు చేసి మురారిలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తా అని జ్యోతుల నెహ్రూ హామీ ఇచ్చారు.టిడిపి,జనసేన, బి జె పి పార్టీలు సమన్వయంతో పనిచేస్తే గెలుపు తథ్యం అని జ్యోతుల నెహ్రూ అన్నారు, వైస్సార్సీపీ ప్రభుత్వ దుర్మార్గపు పరిపాలన మనం ఒక్కసారి గుర్తు చేసుకుని ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి,చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసు పెట్టి ఎంత ఇబ్బంది పెట్టారో గుర్తు చేసుకోవాలి.బి సి లను ఎలా ఇబ్బంది పెట్టారో గుర్తు చేసుకోవాలి 27 దళితుల పథకాలను రద్దు చేసి దళితులకు తీరని అన్యాయం చేసారన్నారు. రేపు రాబోయే 40 రోజులు కీలకంగా పనిచేయాలని అన్నారు.పంచాయతీ వ్యవస్థను నాశనం చేసారన్నారు.వృద్ధులను వితంతువులను దివ్యాంగులను ఇబ్బందులకు గురిచేస్తూ మూడో తేదీ వచ్చిన పెన్షన్లు పంపిణీ చేయలేని దుస్థితిలో ఈప్రభుత్వం ఉందని,ఖజానా మొత్తం ఖాళీ చేసి తన కాంట్రాక్టర్లకు 13 వేల కోట్లు దోచి పెట్టాడని పెన్షన్లు పంపిణీ జాప్యానికి టిడిపి కారణం అని గోబుల్ ప్రచారం చేస్తున్నారని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పీఎంపీలకు ఫస్ట్ ఎయిడ్ శిక్షణ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
పల్లెల్లో ప్రాధమికంగా వైద్య సేవలందించే పీఎంపీలకు ప్రథమచికిత్స శిక్షణ ఎంతో అవసరమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ మధుసూధన్ రెడ్డి అన్నారు. బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్%ఉ%ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్(ది పీఎంపీ అసోసియేషన్) తూర్పుగోదావరి జిల్లా సభ్యులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ డాక్టర్ మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరికైనా ఏదైనా అపాయం జరిగినప్పుడు నిపుణుల వైద్యం అందేవరకూ తాత్కాలికంగా చేయు ఉపయుక్తకరమైన వైద్య విధానమే ఫస్ట్ ఎయిడ్ అని ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ పొంది చిన్న చిన్న గాయాలకు, సాధారణ శరీర రుగ్మతలకు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన సమయంలో, వ్యక్తి మంటల్లో చిక్కుకున్న సమయంలో,వ్యక్తి పాము కాటుకు గురియైన సమయంలో, ఎవరైని అపస్మారక స్థితి లో ఉన్నపుడు ఫస్ట్ ఎయిడ్ అందించి రోగి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పరాసర,డాక్టర్ మేఘన లు 1వ తేదీ నుండి 3వ తేదీ వరకూ మూడు రోజుల పాటు ప్రథమ చికిత్స లో పలు అంశాలపై శిక్షణ అందించారు.ముందుగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు చిత్ర పటానికి పీఎంపీ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కో ఆర్డినేటర్ వై ప్రకాష్,రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి బి సునీల్,మేనేజింగ్ కమిటీ మెంబర్ మహాలక్ష్మి, పీఎంపీ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పీ దేవానందం,రాజమండ్రి కార్యదర్శి మట్టా రమేష్, రాజానగరం కార్యదర్శి కాపా సత్యనారాయణ, అనపర్తి కో కన్వీనర్ డి సాయిరామారెడ్డి లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# ఆ వృద్ధుని మృతికి టీడీపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

**- నోరు జారి నాలుక కరుచుకుంటే ఎట్లా?! - పెన్షన్లు పంపిణీ ప్రక్రియను అడ్డుకున్నది టీడీపీ వాసుయే..**

**- ఇప్పుడు ప్రభుత్వంపై అపవాదులా.. - రాజమండ్రి ఎంపీ భరత్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** ప్రతీ నెలా ఒకటవ తేదీన పెన్షన్ అందుకునే ఆ వృద్ధుని మృతికి టీడీపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ జిల్లా తూరంగి గ్రామంలో కే వెంకట్రావు (70) అనే వృద్ధుడు పెన్షన్ ఇప్పట్లో అందదని తెలుసుకుని తీవ్ర ఆందోళనకు గురై గుండెపోటుతో మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి మానవత్వంతో స్పందించి మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు మంజూరు చేశారని ఎంపీ భరత్ తెలిపారు. ఆదిరెడ్డి వాసు వాలంటీర్లపై కక్ష సాధింపు చర్య ఫలితంగానే కాకినాడ రూరల్ తూరంగిలో వృద్ధుడు మరణించాడని, రాష్ట్రంలో ఇంకెంతమంది వృద్ధుల ప్రాణాలను టీడీపీ బలితీసుకుంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. అవ్వాతాతలు, దివ్యాంగులకు పెన్షన్ల పంపిణీని ఆపుచేయించింది నేనే అని మీడియా వద్ద పెద్ద ఘన కార్యం చేసేసినట్లు ప్రగల్భాలు పలికిన రాజమండ్రి ఎమ్మెల్యే భవానీ భర్త ఆదిరెడ్డి వాసు 24 గంటలు కాకుండానే నాలుక కరుచుకోవడం ఆయన రాజకీయ పరిజ్ఞానం ఏపాటిదో అర్థం అవుతోందన్నారు. చేసిన పొరపాటుని సరిదిద్దుకోవడానికి వాసు ఆపసోపాలు పడుతున్నాడన్నారు. మీడియా సాక్షిగా వాలంటీర్ల ద్వారా పెన్షన్లు పంపిణీ జరగకూడదని, అలా జరిగితే అడ్డుకుంటామని, లా అండ్ ఆర్డర్ ప్రోబ్లమ్ వస్తుందని రిటర్నింగ్ ఆఫీసర్ కు విన్నవించామని, ఆర్వో చేతిలో ఏమీ లేదని గ్రహించి చంద్రబాబు ద్వారా ఎన్నికల సంఘానికి విన్నవించినట్లు ఈ వాసు బాహాటంగా తెలిపాడన్నారు. అంటే రాష్ట్రంలో అవ్వాతాతలకు, దివ్యాంగులకు పెన్షన్లు అందకుండా చేసింది ఈ వాసుయే కదా అన్నారు. తూరంగిలో వృద్ధుని మరణానికి కూడా వాసు బాధ్యుడవుతాడని అన్నారు. వృద్ధులకు సమయానికి పెన్షన్ అందకుంటే ఎన్ని ఇబ్బందులు పడతారో అనుభవించే వారికే తెలుస్తుందన్నారు. వయసు రీత్యా వచ్చే అనారోగ్య సమస్యలకు మందులు సమయానికి వేసుకోవాలని, ఆ మందులు కొనాలంటే పెన్షన్ అందుకోవాలన్నారు. అప్పుడే ఏప్రిల్ నెలలోకి అడుగుపెట్టి మూడు రోజులు దాటిపోతున్నా పెన్షన్ చేతికందకపోవడంతో పండుటాకులు విలవిల్లాడిపోతున్నారని అన్నారు. టీడీపీకి వాలంటీర్లపై పగ చల్లారడానికి ఇంకెంతమంది మరణించాలని ప్రశ్నించారు. పైపెచ్చు రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బుల్లేక పెన్షన్లు అందజేయడం లేదంటూ వాసు నెపం వేయడం విచిత్రంగా ఉందన్నారు. తగినంత ప్రభుత్వ యంత్రాంగం లేకుంటే టీడీపీ శ్రేణుల సహాయం చేస్తారని ఎమ్మెల్యే భర్త చెప్పడం ఎవరిని మభ్యపరచడానికని ఎంపీ భరత్ సూటిగా ప్రశ్నించారు. గత నాలుగున్నర ఏళ్ళకు పైగా పెన్షన్లు అందజేస్తున్న వాలంటీర్లపై రాజకీయ బురద జల్లి, వారు పంపిణీ చేయడానికి వీల్లేదంటున్న మీరు, మీ పార్టీ వాళ్ళు సహకరిస్తే ఫర్వాలేదా అని ప్రశ్నించారు. లబ్ధిదారుల వివరాలు వాలంటీర్లకు తెలిసినంతగా అధికారులకు తెలియదని, వాలంటీర్ల సహకారం లేకుండా పెన్షన్లు పంపిణీ చేయడం కష్టమన్నారు.



# రాజమండ్రి 14వ వార్డులో టిడిపి నుండి వైకాపాలో చేరికలు

**- సాదరంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి కండువాకప్పి ఆహ్వానించిన ఎంపీ భరత్ రామ్,రౌతు,అడపా, పెంకే**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** తెలుగుదేశం పార్టీకి చెందిన సుమారు 100 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.నగరంలోని గోరక్షణపేట వాటర్ ట్యాంక్ 14వ రోడ్డులో వార్డు ఇన్చార్జి పెంకే సురేష్,మాజీ కార్పోరేటర్ భాపన సుధారాణిల ఆధ్వర్యంలో వార్డులో టిడిపి నుండి వైకాపాలో చేరికలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, విశిష్ట అతిథులుగా రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఆ పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి హాజరయ్యారు.ఈకార్యక్రమం లో టీడీపీ నుండి శివ,సత్యవాణి, లావణ్య నేతృత్వంలో సుమారు 100 మంది టీడీపీ నుండి వైసీపీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఎంపీ భరత్,రుడా ఛైర్మన్ రౌతు, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ ఎంపీగా రాజమండ్రి నగరాన్ని అభివృద్ధి చేసిన తీరు వివరించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాజమండ్రిని విశ్వ నగరంగా తీర్చి దిద్దుతానని చెప్పారు. అవ్వాతాతలకు,దివ్యాంగులకు పెన్షన్లు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయకుండా అడ్డుకున్నది రాజమండ్రి ఎమ్మెల్యే భవానీ భర్త ఆదిరెడ్డి వాసుయే అన్నారు. ఈ విషయాన్ని అతనే స్వయంగా మీడియా వద్ద ప్రకటించి ఏదో ఘన కార్యం చేసినట్టు జబ్బలు చరుచుకుంటున్నాడని అన్నారు. పండుటాకులపై పగ, ప్రతీకారం దేనికని ప్రశ్నించారు. ఈ ప్రబుద్ధుని సూచనలతో చంద్రబాబు నాయుడు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారట అన్నారు. 2019 ఎన్నికలలో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడికి ఓట్లు వేయకుండా ఓడించినందుకు ఈ విధంగా ప్రతీకారం తీర్చుకుంటున్నారని అన్నారు. రేపు జరగబోయే ఎన్నికలలో చంద్రబాబుకు తగిన గుణపాఠం అవ్వాతాతలు, దివ్యాంగులతో పాటు ప్రతీ ఒక్కరూ చెప్పాలని ఎంపీ భరత్ పిలుపునిచ్చారు. పెన్షన్ల కోసం వృద్ధులను ఎండలో నిలబడితే సహించేది లేదని ఎంపీ భరత్ హెచ్చరించారు. ఎక్కడైతే పెన్షన్లు పంపిణీ చేస్తారో అక్కడ ఎండ తగలకుండా షామియానాలు వేయాలని, మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. ఎవరికైనా వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురైతే దానికి టీడీపీయే బాధ్యత వహించాల్సి వస్తుందని ఎంపీ భరత్ ఈ సందర్భంగా హెచ్చరించారు. టీడీపీకి చెందిన పలివెల సతీష్, రవితేజ, బీ పండు, బద్రి, వర్మ, మహేష్ తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ విజయానికి తమ శక్తివంచన లేకుండా కృషిచేసి, సిటీ నియోజకవర్గంలో పార్టీ విజయ పతాకం రెపరెపలాడేలా చేస్తామన్నారు. సిటీ ఎమ్మెల్యేగా మార్గాని భరత్ రామ్ అఖండ మెజారిటీతో విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైయస్సార్సీపి పెద్దలు, మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు అవ్వా తాతల నోటి దగ్గర కూడు పోగొట్టారు..

**- పెన్షన్ పై చంద్రబాబు తీరుపై వైసిపి నాయకురాలు భాపన సుధారాణి విమర్శ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** జగన్ ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ వలన నేరుగా ఇళ్లకు వెళ్లి అవ్వాతాతలకు పెన్షన్ అందుతుంటే, దాన్ని అడ్డుకోవడం ద్వారా వారి నోటి దగ్గర కూడు పోగొట్టిన ఘనత చంద్రబాబుదని వైసిపి నాయకురాలు భాపన సుధారాణి విమర్శించారు. గతంలో పెన్షన్లు ఇచ్చినపుడు ఆఫీసుల దగ్గర క్యూలో మండుటెండలో సైతం నిలుచోవాల్సి వచ్చేదని, కనీసం మంచినీళ్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని ఆమె విమర్శించారు. వీటన్నింటిని గుర్తించి మహాత్ముడు కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా సచివాలయ వ్యవస్థను జగన్ ఏర్పాటుచేశారని ఆమె పేర్కొన్నారు. సచివాలయ వలంటీర్ల ద్వారా ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్లు అవ్వాతాతలకు అందేవని ఆమె పేర్కొన్నారు. మంచం మీద ఉన్న ముసలివాళ్లకు కూడా తెల్లారేసరికి ఆరుగంటల కల్లా గంట కొట్టినట్లు తలుపు తట్టి, పెన్షన్ చేతిలో పెట్టేవారని ఆమె గుర్తుచేశారు. ఇది చూసి తట్టుకోలేక నిమ్మగడ్డ రమేష్ కుమార్ అనే వ్యక్తి ద్వారా చంద్రబాబు కోర్టులో కేసు వేయించి వలంటీర్ల వ్యవస్థను నిర్వీర్యం చేయడం ద్వారా అవ్వాతాతలకు తీరని వ్యధను మిగిల్చారని ఆమె పేర్కొన్నారు. జగన్ ప్రజల్లో దేవుడు అయిపోతాడన్న దుర్బుద్ధితో ఎలాగైనా సరే అడ్డుకోవాలని ఇలాంటి దారుణానికి ఒడిగట్టారని ఆమె విమర్శించారు. ఒకటో తేదీన డబ్బులు రావడం వలన నిత్యావసర వస్తువులు, మందులు కొనుక్కోడానికి ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని, ఇప్పుడు వాలంటీర్లను ఆపేయడం ద్వారా ముసలివాళ్ళు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన చెందారు. నేను ప్రజల మనిషినేనని, నా ఆడపడుచులు అని చెప్పుకునే చంద్రబాబు ఇంతటి దారుణానికి దిగడం శోచనీయమన్నారు.ఆడపడుచులు ఇంటికి పెన్షన్ అందింతే మంచిదా, క్యూలో నిలబడి ఎండలో ఇబ్బందులు పడుతుంటే బాగుంటుందా అని చంద్రబాబు తీరుపై ఆమె మండిపడ్డారు.

# వీరిన సాయిరాంకి సత్కారం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నిక కాబడిన వీరిన సాయిరాంకు అమలాపురం పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సత్కారం నిర్వహించారు. పట్టణ గౌడ సోదరులు పాల్గొని ఆయన కృషి,పట్టుదలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నియమితులైన సాయిరాంకు శుభాకాంక్షలు తెలియజేసి సాయిరాంకు ఓటు వేసి బలపరిచి ఆయన పై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అడ్వకేట్ సోదర,సోదరీమణులందరూ గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# వేసవిలో చలివేంద్రాలు అందరూ ఏర్పాటు చేయండి




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం పట్టణం లో 26వ వార్డ్ చెరువు గట్టు, సూర్యబలిజ వీధి వద్ద కిర్తిశేషులు భాస్కర్ల పద్మావతి,యండమూరి సింహాచలం జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు భాస్కర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ చలివేంద్రం ని అమలాపురం ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్య వర ప్రసాద్ ప్రారంభించారు.వేసవి లో బాటసారులకు దాహం తీర్చాలనే దృక్పథంతో చలివేంద్రం ఏర్పాటు చేశామని ఈ వేసవి ఉన్నంతకాలం చలివేంద్రం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమనికి అమలాపురం సుబ్బలమ్మ మాజీ చైర్మన్లు కాలే వెంకటేశ్వరావు, పెద్దిరెడ్డి సాయి పుల్లయ్య నాయుడు , యర్రంశెట్టి మూర్తి, మొగలి శ్రీను, కొప్పుల బాబి , గుమ్మల్ల చిన్న , చిక్కాల అబ్బు , కాలే వెంకటేశ్వరరావు, పందిరి వాసు, కాలే సత్తిబాబు , యండమూరి సత్తిబాబు, దివ్వి భాస్కరరావు, నిమ్మకాయల నాని, అంకం రాజబాబు, చిలకమర్తి వెంకటేశ్వరావు, బొరుసు వెంకటేశ్వరావు, సరిదే పెద్ద వెంకన్న, కాలే బాబీ, సరిదే రవణ, మాజెటి సోమేశ్వరావు, భాస్కర్ల రవితేజ,మద్దుల గోపాలకృష్ణ తదితరులు పాల్గొని ప్రజల దహతి తీర్చారు.

# సేవే పరమార్ధంగా భావించి రాజకీయాల్లోకి రావడం జరిగింది

**పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ**



**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్**

పి గన్నవరం మండలం ఊడిమూడి లంకలో బుధవారం ఉదయం జరిగిన నియోజవర్గ స్థాయి పాస్టర్ ల సమావేశంలో పి గన్నవరం నియోజకవర్గ జనసేన తెలుగుదేశం బిజెపిల ఉమ్మడిపార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలను మంచి మార్గంలో నడపడానికి పాస్టర్లు చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం పాస్టర్ల ఆశీస్సులతో గద్దెనెక్కి వారిని విస్మరించిందని సత్యనారాయణ అన్నారు. వారికి ప్రభుత్వం నుంచి అందించే గౌరవ వేతనం కూడా గత మూడు నెలలుగా నిలిపివేయ%శీ% ఆందోళన కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే పథకాలు నిలిపివేస్తారంటూ జరుగుతున్న ప్రచారాన్ని సత్యనారాయణ ఖండించారు. నియోజవర్గంలోని మండల కేంద్రాల్లో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ లు నిర్మించాలని, గ్రామాల్లో క్రిస్టియన్స్ కోసం ప్రత్యేకంగా స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలని, కోషన్స్ సభ్యులుగా క్రైస్తవులను కూడా పరిగణలోకి తీసుకోవాలని పాస్టర్స్ సత్యనారాయణ నీ కోరారు. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సత్యనారాయణ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో జార్జ్ పోపప్ , యేసుబాబ్జీ,ముంగి యోహెూ సువా ,మహమ్మద్ ఆనంద్, పరంజ్యోతి,జార్జిపాల్ జార్జ్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి

**బాపట్ల, విశ్వం వాయిస్ న్యూస్** : అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపట్ల జిల్లా పర్చూరు మండలం బోడవాడ గ్రామానికి చెందిన ఆచంట రేవంత్ (22) అనే యువకుడు మఅతి చెందారు. బోడవాడకు చెందిన ఆచంట రఘు, వరలక్ష్మిల కుమారుడు రేవంత్ చైన్నైలో బిటెక్ పూర్తిచేసుకొని గత సంవత్సరం డిసెంబర్‌లో ఎంఎస్ కోసం అమెరికాకు వెళ్లారు. వాషింగ్టన్ డకోట స్టేట్ యూనివర్సిటీలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. రేవంత్ తల్లి కొన్నాళ్ల క్రితం మరణించగా, అతని తండ్రి ఆచంట రఘుబాబు ఫిజియోథెరపిస్టుగా పనిచేస్తున్నారు. మృతుడి బంధువుల వివరాల మేరకు %శా% భారత కాలమాన ప్రకారం %శా% మంగళవారం తెల్లవారుజామున రేవంత్ తన ముగ్గురు స్నేహితులతో కలసి పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యేందుకు కారులో ప్రయాణిస్తుండగా.. వాతావరణం ఒక్కసారిగా మారింది. మైనస్ డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదు కావడంతో రోడ్డుపై గడ్డకట్టిన మంచు, దట్టమైన పొగ కారణంగా కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో రేవంత్ అక్కడికక్కడే మఅతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. రేవంత్ మరణవార్త విన్న బంధువులు, కుటుంబీకులు శోకసంద్రంలో మునిగారు. దీంతో బోడవాడలో తీవ్ర విషాదం నెలకొంది.


# వేసవిలో చలివేంద్రాలు అందరూ ఏర్పాటు చేయండి




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం పట్టణం లో 26వ వార్డ్ చెరువు గట్టు, సూర్యబలిజ వీధి వద్ద కిర్తిశేషులు భాస్కర్ల పద్మావతి,యండమూరి సింహాచలం జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు భాస్కర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ చలివేంద్రం ని అమలాపురం ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్య వర ప్రసాద్ ప్రారంభించారు.వేసవి లో బాటసారులకు దాహం తీర్చాలనే దృక్పథంతో చలివేంద్రం ఏర్పాటు చేశామని ఈ వేసవి ఉన్నంతకాలం చలివేంద్రం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమనికి అమలాపురం సుబ్బలమ్మ మాజీ చైర్మన్లు కాలే వెంకటేశ్వరావు, పెద్దిరెడ్డి సాయి పుల్లయ్య నాయుడు , యర్రంశెట్టి మూర్తి, మొగలి శ్రీను, కొప్పుల బాబి , గుమ్మల్ల చిన్న , చిక్కాల అబ్బు , కాలే వెంకటేశ్వరరావు, పందిరి వాసు, కాలే సత్తిబాబు , యండమూరి సత్తిబాబు, దివ్వి భాస్కరరావు, నిమ్మకాయల నాని, అంకం రాజబాబు, చిలకమర్తి వెంకటేశ్వరావు, బొరుసు వెంకటేశ్వరావు, సరిదే పెద్ద వెంకన్న, కాలే బాబీ, సరిదే రవణ, మాజెటి సోమేశ్వరావు, భాస్కర్ల రవితేజ,మద్దుల గోపాలకృష్ణ తదితరులు పాల్గొని ప్రజల దహతి తీర్చారు.


# జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బందికి యూనిఫామ్,షఉస్ అందజేసిన ఎస్పీ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకుగాను ముగ్గురు ఇన్చార్జిలు మరియు 45 సిబ్బందితో, ప్రతి టీం కి ఒక ఇంచార్జ్ మరియు 15 మంది సిబ్బంది ఉండేలా 3 స్పెషల్ పార్టీలను జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసినారు. బుధవారం ఉదయం స్పెషల్ పార్టీ అధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారు చేయవలసిన విధులు గురించి వివరించినారు. అనంతరం స్పెషల్ పార్టీ సిబ్బంది అందరికీ రెండు జతల జంగిల్ పాచ్ యూనిఫామ్, జంగిల్ షఉ, క్యాప్, బెల్ట్ మరియు కిట్ బ్యాగ్ ఎస్పీ చేతుల మీదుగా అందించినారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్)పి. అనిల్ కుమార్, అడిషనల్ ఎస్పీ( ఏ.ఆర్) ఎల్. చించి రెడ్డి, డి ఎస్ పి (ఎస్ బి) డి.ప్రభాకర్, డి.ఎస్.పి (ఏఆర్)కుమార్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభివృద్ధిలో ప్రోటోకాల్ పాటించడం లేదు ...!

**శంఖవరం ఎంపీటీసీల ఆవేదన**
**నిబంధనలకు నీళ్లొదిలి నిర్మాణాలు**
**పొరపాటు క్షమించమన్న ఆర్డబ్ల్యూఎస్. జేఇ.**
**ఎన్నికల విధుల్లో మండల అధికారులు**
**నామకార్థంగా సాగిన మండల సమావేశం**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

ప్రజాభివృద్ధి కార్యక్రమాలైన శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సభలు, సమావేశాలకు హాజరు కావాలని తమను ఆహ్వానించడం లేదని, మాకు ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు అగౌరవ పరుస్తున్నారని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల ప్రజా పరిషత్తు 44 పాలకవర్గ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. శంఖవరంలోని పరిషత్తు కార్యాలయంలో మండలాధీశుడు పర్వత రాజబాబు అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించిన ఈ సమావేశంలో పరిషత్తు ఉపాధ్యక్షుడు, అన్నవరం ఎంపీటీసీ సభ్యుడు దారా వెంకట రమణ, ఇదే గ్రామ మరో ఎంపీటీసీ సభ్యులు దడాల సత్యనారాయణ (సతీష్) ఈ అంశాన్ని ప్రముఖంగా లేవనెత్తారు. అధికారులు ఏదో ఒక ప్రధాన ప్రజాప్రతినిధికి, నేతకూ తలొగ్గి కొందరు ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించడం లేదని సభలో తమ గళం విప్పారు. అన్నవరంలో పంచాయతీ కార్యాలయం సమీపంలోని దళిత కాలనీలో కొంత మంది ప్రజలకు సంవత్సరంన్నర కాలంగా కుళాయిల తాగు నీరు అందడం లేదని, ట్యాంకర్ ద్వారా వీధుల్లో సరఫరా చేసే తాగునీరు అరకొరగానే అందుతోందని దడాల సతీష్ సభ దృష్టికి తీసుకు వచ్చారు.



దీనిపై ఆర్డబ్ల్యూఎస్. జెఇ. తేజ, సచివాలయం 1 కార్యదర్శి, మండల ఈవోపీఆర్డి జయంతి వెంకట శివరామకృష్ణను ఎంపీడీవో ఎం. విజయ్ కుమార్ వివరణ అడిగారు. సంవత్సరంన్నర కాలం కాదని, కేవలం నెలా 15 రోజులేనని, మరమ్మతులు చేస్తున్నామని, మరో పది రోజుల వ్యవధి పడుతుందని రామకృష్ణ వివరించారు. ఈ సందర్భంగా ప్రోటోకాల్ పాటించడం లేదనే ఆరోపణ తెరపైకి వచ్చింది. ఒక వేళ ఆహ్వానించినా అప్పటి కప్పుడు పిలుస్తున్నారే తప్ప కనీసం ఒక్క రోజు, ఒక్క పూట ముందస్తుగా పిలవడం లేదని, అప్పటి కప్పుడే పిలుస్తారని చెప్పుల్లో కాళ్ళెట్టుకుని సిద్దంగా ఉంటామా అని సతీష్ వ్యంగంగా ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు పురోహితులతో టెంకాయలు కొట్టిస్తున్నారు. ఎంపీటీసీ సభ్యులుగా మేం ఆమాత్రం గౌరవానికీ కూడా నోచుకోలేదాని సతీష్ ప్రశ్నించారు. ఎలాగన్నా అధికారులు మాకు ప్రోటోకాల్ పాటించడంలో వివక్షత చూపుతున్నారంటూ సతీష్ వాదనను ఉపాధ్యక్షుడు వెంకటరమణ సమర్ధించారు. సమయాభావం వలన ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ అప్పటి కప్పుడు కార్యక్రమాన్ని నిర్ణయించడంతో దానికి ముందుగా ఆహ్వానించలేక పోయామని కార్యదర్శి జయంతి వెంకట శివ రామకృష్ణ వివరణ ఇచ్చారు. అలాగే ఆర్డబ్ల్యూఎస్. జెఇ. తేజ కూడా వివరణ ఇస్తూ నిధుల కొరత, వస్తు సామాగ్రి దూర ప్రాంతాల నుంచి తేవడం వంటి కారణాలతో కొంత వరకూ సకాలంలో తాగు నీటి సమస్యలను పరిష్కరించలేక పోవడం నిజమేనని, తమ శాఖ తరపున ప్రోటోకాల్ పొరపాట్లు జరిగుంటే అందుకు క్షమించమని సభాముఖంగా కోరారు. సమావేశం ముగింపులో హాజరైన అన్నవరం సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా మాట్లాడుతూ... సచివాలయ భవనాల నిర్మాణంలో నిబంధనలకు నీళ్ళొదలారని, మా మూడో సచివాలయం భవనాన్ని అరకొరగా నిర్మించి వదిలేసారని, మరుగుదొడ్లను పూర్తి చేయలేదని, సచివాలయం నిండా మహిళా ఉద్యోగులే ఎక్కవని, మరుగు సౌకర్యంలేక వారు ఇబ్బందులు పడుతున్నారని సభ ముందు సమస్యను లేవనెత్తారు. అందుకు పంచాయతీ రాజ్ ఏఇ. మురళి బదులిస్తూ నిధులు సరిపోక అరకొర పనులు బకాయి ఉంది అన్నారు. మళ్ళీ నిధులు మంజూరైతే పూర్తి చేస్తామన్నారు. నిర్మాణ అంచనా నిధులు, నిర్మాణ ఒప్పందం ప్రకారమే పూర్తి చేయాల్సి బాధ్యత కాంట్రాక్టర్ దే కదా, నిధులు చాలకపోవడం ఏంటని సర్పంచ్ ఎదురు ప్రశ్నించారు. దానికి ఎఇ బదులిస్తూ ఔను నిజమే. మనోళ్ళు కొందరు భవన నిర్మాణ వర్కు ఎస్టిమేటులో లేని ఆల్టెక్, సోకులూ కోరారనీ అందుకే నిధులు చాలలేదని అసలు గుట్టు బయట పెట్టారు. అన్ని సచివాలయాల భవనాలూ నిబంధనల ప్రకారమే నిర్మించి, ఈ ఒక్క భవనం విషయంలోనే నిబంధనలను ఎందుకు అతిక్రమించారు. ఆల్టెక్, సోకులకు పోయి మరుగుదొడ్లను నిర్మించకపోడం, పైగా నిధులు చాల్లేదనడం పక్కా తప్పు కాదాని సర్పంచ్ కుమార్ రాజా గట్టిగా ప్రశ్నించారు. అవెప్పుడో 2019 లోని అంచనాలు. ఇప్పుడు 2024 లో నిర్మిస్తున్నాం. వస్తు సామాగ్రి ధరలు ఇప్పుడు పెరిగాయి కదాని పంచాయతీ రాజ్ ఏఇ. మురళి సమర్ధించుకునే ప్రయత్నం చేశారు.

వేసవి తాగునీటి ఎద్దడి ముంచుకు వస్తోంది. మండలంలోని ఉపప్రణాళికా ప్రాంతంలోని గిరిజన ప్రాంతాల్లో తాగు నీటి ఎద్దడి నివారణకు ఏయే చర్యలు తీసుకుంటున్నారని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మండలానికి రూ. 60,000,00 మంజూరు అయ్యాయి. వీటిని ఎక్కడెక్కడ వినియోగించారు వివరాలు చెప్పండి. మా గ్రామంలో మంజూరైన నిర్మాణ పనిని ప్రభుత్వం నుంచి అనుమతిని పొందిన కాంట్రాక్టర్ ఇప్పుడు నిర్మించలేనని అంటున్నాడని, ఫలితంగా రూ. 20,000,00 మురుగుపోయే ప్రమాదం ఉందనీ, అందువల్ల ఆ కాంట్రాక్టరును మార్చి నిర్మాణం చేపట్టడానికి, తద్వారా నిధుల విడుదలకు మార్గం ఏమైనా ఉందా... చెప్పండంటూ సర్పంచ్ కుమార్ రాజా ప్రశ్నల వర్షం కురిపించారు. రూ. 60,000,00ల వివరాలను సావధానంగా వివరిస్తామని ఎంపీపి. రాజబాబు వివరణ ఇచ్చారు.

రాష్ట్రంలో 2024 ఎన్నికల ఎన్నికల పౌర ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున, కొంత మంది ఈ మండలం ప్రభుత్వ అధికారులు వేరే ప్రాంతంలో విధుల నిర్వాణలో ఉండటం, మరో పక్క మండు టెండలు ఉన్నందున సభకు అధికారులు, ప్రజాప్రతినిధుల హాజరు తక్కువై సమావేశం వెలవెల బోయింది. ఈ సమావేశానికి కేవలం తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు మాత్రమే హాజరుకావడం, కోరం సరిపోడంతో ఎట్టకేలకు మండల సమావేశాన్ని ఏదోలా నామకార్ధంగా ఐందని పించారు. ఎటువంటి విధాన నిర్ణయాలు తీసుకోలేదు. తీర్మానాలూ చేయలేదు. ఎన్నికల సమయంలోని సభలు ఇలానే ఉంటాయని ముక్తాయించి అప్రయోజకత్వంగా ముగించారు.

# ఒకరు బాధపడుతుంటే ఆనందించే మనస్తత్వం టీడీపి నైజం

- అవ్వాతాతలపై కక్షకట్టిన నరరూప రాక్షసుడు
- కడుపుమంట చల్లారిందా చంద్రబాబూ..
- రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవడంతో మాట మారుస్తున్న టీడీపీ నేతలు
- మీడియా సమావేశంలో రాజమండ్రి ఎంపీ భరత్..




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** తమ వల్లే పెన్షన్ల పంపిణీ నిలిచిపోయిందని మీడియా ముందు గొప్పలు చెప్పుకుని..అవ్వాతాతల ఆగ్రహం కట్టలు తెంచుకోవడంతో టీడీపీ నేతలు మాట మారుస్తున్నారని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు. బుధవారం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన టీడీపీ అధినేత చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 3వ తేదీ వచ్చినా అవ్వాతాతలు, దివ్యాంగులు పెన్షన్లు అందుకోకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసి టీడీపీ నేతలు సంతోషపడుతున్నారని అన్నారు. ఒకరు బాధపడుతుంటే ఆనందించే మనస్తత్వం ఉన్నవారు మనుషులు కారని, నరరూప రాక్షసులని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నిజంగా నరరూప రాక్షసుడే అన్నారు. చేసిదంతా చేసేసి..పెన్షన్ల పంపిణీ ఆగిపోయాక, రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తం అవుతుంటే దానిని సరిదిద్దుకునేందుకు చంద్రబాబు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఇళ్ళ వద్దకు వెళ్ళి పెన్షన్లు ఇవ్వొద్దని ఎన్నికల సంఘం ఎటువంటి ఆంక్షలు పెట్టలేదని మళ్ళా చంద్రబాబు చెబుతుండటం విచిత్రంగా ఉందన్నారు. వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బంది పడకుండా వారి ఇళ్ళ వద్దకు వెళ్ళి ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని ఈ నరరూప రాక్షసుడు కోరాడట. ఇళ్ళవద్దకు వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేయడాన్ని అడ్డుకున్నదీ చంద్రబాబే, అబ్బబ్బే మేము అలా అనలేదు..ఇళ్ళకు వెళ్ళి పంపిణీ చేయమని మేమే అధికారులకు ఫోన్ చేసి చెప్పాము, ఎన్నికల కమిషన్ పించన్లపై ఎటువంటి ఆంక్షలు పెట్టలేదని..రకరకాల స్టేట్మెంట్స్ నోటికి వచ్చినట్టు ఇస్తున్న చంద్రబాబు కలవరపాటు దేనికో అర్థం కావడం లేదన్నారు. వాలంటీర్ల ద్వారా గత అయిదు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా లబ్ధిదారుల ఇళ్ళకు వేకువజామున వెళ్ళి తలుపుకొట్టి రూ.3 వేలు ఇస్తున్నారని, అటువంటిది ఇప్పుడు వాలంటీర్ల సేవలు టీడీపీకి తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయా అని ప్రశ్నించారు. వాలంటీర్లు అంటే చంద్రబాబు అండ్ కోకు కడుపు మంట అని..ఇప్పుడు కడుపుమంట చల్లారిందా చంద్రబాబూ అని ఎంపీ భరత్ ప్రశ్నించారు. సచివాలయ సిబ్బంది తదితర ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి ఇవ్వడానికి గత టీడీపీ హయాంలో పంపిణీ చేసినట్టు వెయ్యి రూపాయలు కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 66.7 లక్షలమందికి పెన్షన్లు రూ.3 వేలు చొప్పున అందజేయాలన్నారు. వాలంటీర్లకు తప్ప పెన్షన్ లబ్ధిదారుల ఇళ్ళు సచివాలయ సిబ్బందికి కూడా తెలియదన్నారు. ఒక్క రాజమండ్రి నగరంలోనే 32 వేలమందికి పైగా ఉన్నారన్నారు. వాలంటీర్ల సేవలు వినియోగించకుండా పెన్షన్ల పంపిణీ కష్టమన్నారు. పెన్షన్ల పంపిణీ జరగకుండా అడ్డుకున్నది చంద్రబాబు అని, పైపెచ్చు రాష్ట్ర ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఎంపీ భరత్ మండిపడ్డారు. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. మనసున్న నేత జగనన్న వృద్ధులు, దివ్యాంగులు అవస్థలు పడకూడదనే ఉద్దేశంతో లబ్ధిదారుల ఇళ్ళ వద్దకే వాలంటీర్లు పెన్షన్ అందజేసే చక్కని సౌకర్యాన్ని కలగజేశారని చెప్పారు. గత టీడీపీ చంద్రబాబు హయాంలో ఎండలో గంటల తరబడి వరుసలో నిలబడి అష్టకష్టాలు పడి వెయ్యి రూపాయల పెన్షన్ తీసుకుంటే, మళ్ళా అంతోటి పెన్షన్ లో జన్మభూమి కమిటీ సభ్యులు వందా రెండు వందలు అవ్వాతాతల వద్ద లాక్కొనేవారని అన్నారు. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదన్నారు. వాలంటీర్లు ఎవరి వద్దా ఒక్క పైసా లంచం తీసుకోకుండా సేవాతత్పరతతో విధులు నిర్వహిస్తూ ప్రజాభిమానం చూరగొన్నారన్నారు. ఇప్పుడు చంద్రబాబు ఫిర్యాదు కారణంగా ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల నేపథ్యంలో అవ్వాతాతలు పెన్షన్ కోసం రోజుల తరబడి నిరీక్షించాల్సి రావడం దురదృష్టకరం అన్నారు.

**ఆటలో అరటిపండు చెబితే...**

రాజమండ్రి ఎమ్మెల్యే భవానీ భర్త ఆదిరెడ్డి వాసు లోకేష్, చంద్రబాబుకు చెబితే..ఈ ఆటలో అరటిపండు సూచనను ఎన్నికల కమిషన్ కు చంద్రబాబు లేఖ ద్వారా తెలియజేశారట..ఆ వెంటనే ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని ఆ ప్రబుద్ధుడు స్థానిక మీడియాకు జబ్బలేగరేసుకుంటూ చెప్పాడని ఎంపీ భరత్ ఎద్దేవా చేశారు. మేమే పెన్షన్ల పంపిణీని ఆపించామని వాసు చెప్పడం అవ్వాతాతలపై, దివ్యాంగులపై, వాలంటీర్లపై ఉన్న కక్ష బయటపడిందన్నారు. వాసు నిర్ణయాన్ని లేదా అభిప్రాయాన్ని నిజమేనని ఏకీభవించిన డీఎస్పీ ఎవరో చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. ఏ డీఎస్పీ వాలంటీర్ల ద్వారా ఇవ్వకూడదని చెప్పారో వాసు వెల్లడించాలని, దీనిపై ఆర్వో నుండి కూడా వివరణ అడుగుతానన్నారు. మొత్తంపై రాజమండ్రి నగరంలో 32 వేలమందికి పైగా పెన్షన్ లబ్ధిదారులను రోడ్డు మీదకు లాగి ఇబ్బందులు పాల్జేసింది ఆదిరెడ్డి వాసు అనేది అందరికీ తెలిసిందని, ఇప్పటికైనా ప్రజలు వీరి మనస్తత్వం ఎటువంటిదో గ్రహించాలని ఎంపీ భరత్ కోరారు.

## నిజం గెలవాలి పర్యటనను విజయవంతం చేయండి

**మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**




**నంద్యాల, విశ్వం వాయిస్** రాష్ట్రవ్యాప్తంగా నారా భువనేశ్వరి గారు చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమం నంద్యాలకు విచ్చేస్తున్న తరుణంలో నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారు తెలియజేశారు ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫరూక్ గారు మాట్లాడుతూ నారా భువనేశ్వరి గారు 4 ఏప్రిల్ 2024 రాత్రి ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు బస చేస్తారని అనంతరం 5 ఏప్రిల్ 2024న ఉదయం 10 గంటలకు ఎస్ఎన్ ఫంక్షన్ హాల్ నుంచి బయలుదేరి 34 వ వార్డు వెంకటాచలం కాలనీకి చేరుకొని చంద్రబాబు నాయుడు గారు అరెస్ట్ అయ్యారనే వార్త విని మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని అక్కడినుంచి ఉదయం 11 గంటలకు 13 వ వార్డుకు చేరుకొని అక్కడ కూడా చంద్రబాబు నాయుడు గారి అరెస్ట్ అయ్యారని వార్త విని మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని అలాగే 11:45 కు మహానంది కి బయలుదేరుతారని అనంతరం 6 ఏప్రిల్ 2024 న ఉదయం 10 గంటలకు ఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో మహిళలతో ముఖాముఖి ఉంటుందని అనంతరం పాణ్యం బయలుదేరుతారన్నారు .. కావున ప్రజలందరూ ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## నేడు పడాల రామారావు స్మారకోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తూర్పుగోదావరి జిల్లా శాఖ ప్రథమ వార్షికోత్సవం, స్వాతంత్ర్య సమరయోధులు, శతాధిక గ్రంథకర్త పడాల రామారావు 18వ స్మారకోత్సవం నేడు (గురువారం) ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ సమీపంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరుగుతుందని అరసం తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభకు అరసం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ కర్రి రామారెడ్డి అధ్యక్షత వహిస్తారు. ముఖ్యఅతిథిగా ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి, విశిష్ట అతిథులుగా అరసం రాష్ట్ర కార్యదర్శి బొల్లినేని నాగార్జున సాగర్, జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఉపాధ్యక్షులు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి పాల్గొంటారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, ఎస్కేవిటి తెలుగు శాఖాధిపతి డాక్టర్ పి.వి.బి.సంజీవరావు ప్రసంగిస్తారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్.పృథ్వీ నివేదిక సమర్పిస్తారు. కార్యదర్శి బిహెచ్.వి.రమాదేవి సభను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రముఖులకు సాహితీవేత్తలకు పడాల రామారావు స్మారక పురస్కారాలు అందజేస్తామని, సాహితీవేత్తలు, కళాకారులు పాల్గొని సభను జయప్రదం చేయాలని పడాల వీరభద్రరావు కోరారు.

## నల్లగొండ గ్రామంలో పవన్ కుమార్ ఎన్నికల ప్రచారం



**సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం నల్ల గొండ గ్రామములో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గెలుపు కోసం పవన్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళుతూ వారికున్న సమస్యలను అడిగి వారికి భరోసా ఇస్తున్నారు. సంవత్సరాలనుండి నివాసముంటున్న స్థలాల్లోమీకు అనుమతులు లేవంటూ ఇళ్ళు కట్టుకోవద్దంటూ ఇబ్బందులు పెడుతున్నారని చెప్పగా టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలన్నిటిని కూడా పరిష్కరించేటట్లుగా కృషి చేస్తానని పవన్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నక్కా లక్ష్మణరావు, ఉల్లి చిట్టిబాబు ,వంకర అబ్బులు, బండారు వెంకన్న దొర, గడ్డం తిమ్మారావు ,వలవల రాజా, దిక్కెన సతీష్ ,మద్దాల ఏసుపా దం, దూలం కృష్ణ, కారి చర్ల విజయ శంకర్, మట్టా వెంకటేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన సీనియర్ నేతలు,కార్యకర్తలు, జన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య వ్యవస్థలో అస్తవ్యస్తమైన విధానాల్లో మార్పురావాలి

- ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై స్పందించే పార్టీలకే మామద్దతు
- రాజమహేంద్రి అన్ ఎయిడెడ్ కాలేజెస్ అండ్ స్కూల్స్ అసోసియేషన్ వినతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** సొసైటీ చట్టం కింద ఏర్పాటు అయ్యే ప్రైవేటు విద్యాసంస్థలకు విద్యుత్ బిల్లుల కమర్షియల్ కేటగిరి 2 నుండి క్యాటగిరి 7లోకి మార్చాలని,జిఎస్టి బిల్లులను తొలగించాలని, ట్రేడ్ లైసెన్సులను తొలగించాలని,విద్యా సంవత్సరం నిర్వహణ కాల పరిమితిని ఐదు సంవత్సరాలకు పెంచాలని తదితర పెండింగ్ సమస్యలపై స్పందించే పార్టీలకే తమ సంఘం మద్దతు ఉంటుందని రాజమహేంద్రి అన్ ఎయిడెడ్ కాలేజెస్ అండ్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా సమావేశంలో అసోసియేషన్ నాయకులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి,తేజస్ స్కూల్ పి. కళ్యాణ్ రెడ్డి, మెగా జూనియర్ కాలేజ్ సిహెచ్.గంగాధర చౌదరి, ఆదిత్య విద్య సంస్థలు ఎస్.పి. గంగిరెడ్డి, సోబా పబ్లిక్ స్కూల్ సురేషు, ప్రగతి విద్యాసంస్థలు సుంకర మురళి, అక్షర శ్రీ స్కూల్ నాగరత్నం, రమేష్, సూర్యదీప్ స్కూల్ భాస్కర్ తదితరులు మాట్లాడారు. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొంతకాలంగా విద్య వ్యవస్థలో అస్తవ్యస్తమైన విధానాలు జరుగుతున్నాయని,పరిపాలన పరమైన నిర్ణయాల్లో సమన్వయం కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలాసార్లు విద్యాశాఖ ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు ఉదాసీనంగా ఉంటున్నారని ఆన్నారు.వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అధినేతలకు తమ సంఘం తరఫున ప్రైవేటు విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పెండింగ్ పెండింగ్ సమస్యలపై వినతి పత్రాలు అందజేస్తామని అన్నారు. వారి రాజకీయ మ్యానిఫెస్టోల్లో తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన పార్టీలకే తమ సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు. పీ కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల విద్యాసంస్థలపై దాడులు పెరుగుతున్నాయని ఆసుపత్రులకు ఉన్న విధంగా ప్రైవేట్ విద్యా సంస్థలకు కూడా రక్షణ చట్టాన్ని తీసుకు రావాలని, ఎల్కేజీ, యూకేజీ తరగతుల నిర్వహణకు అనుమతులు ఇవ్వాలని, డిగ్రీ కళాశాలలకు ఐదు సంవత్సరాలకు గుర్తింపు పెంచాలని, ఫైర్ సర్టిఫికెట్ మినహాయింపు జి ప్లస్ టు భవనాలకు ఇవ్వాలని, విద్యాసంస్థల అనుమతులకు ప్రభుత్వ సర్టిఫికెట్స్ ఐదు సంవత్సరాలకు పెంచాలని కోరారు. విద్యారంగం సంబంధించి ప్రభుత్వ నిర్ణయాల కమిటీలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల ప్రతినిధులను నియామించాలని, విద్యాసంస్థల వాహనాల ( బస్సుల ) కోసం యాజమాన్యాలపై ఒత్తిడిని తీసుకురాకూడదని, ప్రభుత్వ సమావేశాలకు విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వకూడదని, విద్యార్థులను విద్యార్థులను ర్యాలీలకు పిలవకూడదని, విద్యాసంస్థల బస్సులకు భారీగా పెంచిన రవాణా పన్నును తగ్గించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చౌదరి మాట్లాడుతూ పాఠశాలలకు గతంలో ఉన్న విధంగా ప్రభుత్వ గుర్తింపును 10 సంవత్సరాలకు తిరిగి పెంచాలని, ప్రిన్సిపాల్ సంతకం లేకుండా విద్యార్థులు హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకునే విధానాన్ని రద్దు చేయాలని, అమ్మ ఒడి నగదు విద్యా సంస్థల యాజమాన్యాల ఖాతాలో వెయ్యాలని, గతంలో వలే పీ.జీ. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విధానాన్ని తిరిగి అమలు పరచాలని, విద్యార్థులకు ఒత్తిడి తగ్గించే విధంగా గ్రేడింగ్ సిస్టంను ప్రవేశ పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

## రాజ్యాంగ రక్షణకై ఇండియా కూటమిని గెలిపించండి

**రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్**




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం భారతదేశంలో మతోన్మాద బీజేపీ చర్యల వల్ల రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలగబోతున్నదని అందుకోసం మతోన్మాద మతతత్వ పార్టీలను ఓడించి రాజ్యాంగ రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగ ప్రభాకర్ పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రామచంద్రాపురంలో నిర్వహిస్తున్న ఎన్నికల పాటల వర్క్ షాప్ కు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగ ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి అత్యంత విలువలతో కూడిన ప్రపంచం మెచ్చుకునే రాజ్యాంగాన్ని ఈదేశానికి అందిస్తే ఆరాజ్యాంగాన్ని నిలువునా తుంగలో తొక్కి మనువాదపు సిద్ధాంతమైనా మనుస్మృతి నే రాజ్యాంగంగా మార్చడానికి నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ తో జతకట్టి మనువాదాన్ని ముందుకు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని మనువాదం మానవ వాదాన్ని సమాజంలో లేకుండా చేస్తుందనే భయాందోళన ప్రజల్లో కలుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అతని అనుచరులైన చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలు అందరూ కూడా బిజెపికి వత్తాసు పలుకుతూ రాష్ట్రాన్ని దివాలా కోరుతనానికి తీసుకెళ్లాలని ప్రయత్నం చేస్తున్న పార్టీలను ఓడించాలని ఆయన కోరారు భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఇండియా అభ్యర్థుల గెలుపు కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి సాంస్కృతిక విభాగం ఎన్నికల్లో ప్రముఖ పాత్ర పోషించాలని సాంస్కృతిక రంగం లేకుండా,పాట లేకుండా,ఆట లేకుండా ఏఉద్యమం విజయవంతం కాలేదన్న విషయాన్ని కళాకారులు గుర్తించాలని ఆదిశగా కళాకారులు తమ వంతు కర్తవ్యంగా ఈఎన్నికల రణరంగంలో ప్రజానాట్యమండలి ప్రముఖ పాత్ర పోషిస్తూ ఆటపాటలతో కొత్త కళారూపాలతో ప్రజల్ని మరింత చైతన్యవంతం దిశగా మరల్చి ఓట్లను రాబట్టడానికి అవసరమైన నూతన కళారూపాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిందిగా ఆయన సూచించారు. ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు డాక్టర్ స్టాలిన్ మాట్లాడుతూ పార్టీని ప్రజాసంఘాలను ప్రజా చైతన్యం వైపు మరల్చడానికి ప్రజానాట్యమండలి ఎంతగానో దోహదపడుతున్నదని ఈ ప్రజానాట్యమండలి గళాన్ని వినిపిస్తూ దళాలుగా ఏర్పడి రాష్ట్రమంతా విస్తృతంగా ప్రచార కార్యక్రమంలో ముందుండడానికి ప్రయత్నం చేస్తున్నందుకు కళాకారులందరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పాటను నమ్మి పాడాలి పాటలో భావన మన జీవన తాత్వికతను ప్రజలకు తెలిసేలా ఉండాలి పాటతో ఉత్సాహం నిబద్ధత ప్రేరణ కలిగించి ప్రజల్ని మంచి మార్గాన్నే నడిపేదే కమ్యూనిజం నేడు ఆర్థిక పోరాటాలు రాజకీయ పోరాటాలు ఎలా నిత్యం ప్రజల్లో ఉంటున్నాయో అలాగే సాంస్కృతిక పోరాటాలు కూడా నిత్యం కొనసాగాలి లేకుంటే ప్రజా సంస్కృతి పూర్తిగా దెబ్బతిని ప్రజల్లో విచ్ఛిన్నకర ఆలోచనలు వచ్చి ప్రజల మధ్య తారతమ్య భేదాలు ఏర్పడి మానవ సమాజం మనుగడకు పెను ప్రమాదం వాటిల్లుతుందని ఆ ప్రమాదాన్ని కాపాడేదే ప్రజానాట్యమండలి కళారూపాలని ఆయన కొనియాడారు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి రామచంద్రాపురంలో ఈ ఎన్నికల పాటల శిక్షణా శిబిరం ఏర్పాటు చేసుకోవడం తమకెంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ తరగతులు నిరంతరం జరుపుకోవాలని అందుకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఇఫ్టా జాతీయ కార్యదర్శి గని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య రాష్ట్ర అధ్యక్షులు పి చంద్ర నాయక్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రాము ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఉమ్మడి గోదావరి జిల్లాల ఇన్చార్జి మహంత లక్ష్మణరావు,వి నాగరాజు, శివయ్య,నజీర్, కుమార్,శామ్యూల్, ప్రేమానందం,అనంతలక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి:

**డి పి ఓ రాంబాబు**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అధ్యక్షతన అందరు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీల సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కు సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు మాట్లడుతూ మండలంలో త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా చూడాలని, పన్ను వసూలు నూరు శాతం చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్య లుంటాయని పంచాయతీ కార్యదర్శులు ను ఆదేశించారు.ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సి విజిల్ లో వచ్చే ఫిర్యాదులు సత్వరం పరిష్కారం చేయాలని ఆదేశించారు

ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ సామాజిక భద్రత పింఛన్లు సొమ్ము బ్యాంక్ నుండి డ్రా చేయునపుడు వెల్ఫేర్ అసిస్టెంట్స్ వద్ద ఆథరైజేషన్ లెటర్ తప్పని సరిగా ఉండాలని, సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేసే సమయంలో త్రాగునీరు, నీడ వంటి వసతులు ఉండేలా చూడాలని , బెడ్ రిడ్డెన్ పింఛను దారులకు సచివాలయం సిబ్బంది వారి ఇంటి వద్ద పింఛన్లు బట్వాడా చేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకం లో సీజన్ ప్రారంభం అయినందున పని దినాలు సంఖ్య పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లు ను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఓ బి లక్ష్మణ రావు, ఎం ఈ ఓ 2 ఎస్ ఏడుకొండలు, ఈ ఈ శ్రీనివాస్, ఏ పి ఓ శ్రీనుబాబు, ఈ ఓ ఆర్డీ సత్యనారయణ మూర్తి, కార్యదర్శులు శ్రీనివాస్, రాజ్ మోహన్, మృదుల, కనకమ్మ, జ్యోతి, రవి రాజు, డిజిటల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మరో ఐదు ఎన్జిఒలపై కేంద్రం వేటు

**ఎఫ్సిఆర్ఎ లైసెన్స్ల రద్దు**



**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్ : :** స్వచ్ఛంద సంస్థలకు నిధుల దక్కనీయకుండా ఆంక్షలు విధిస్తూ వచ్చిన మోడీ సర్కార్ తాజాగా మరో ఐదు ఎన్జిఒలపై వేటు వేసింది. చట్టాన్ని ఉల్లంఘించాయని ఆరోపిస్తూ సిఎన్ఐ సినాడికల్ బోర్డ్ ఆఫ్ సోషల్ సర్వీస్, వాలంట్రీ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఇండో-గ్లోబల్ సోషల్ సర్వీస్ సొసైటీ, చర్చీస్ ఆక్సలరీ ఫర్ సోషల్ యాక్షన్, ఎవాంగ్లికల్ ఫెలోషిఫ్ ఆఫ్ ఇండియాపై బుధవారం కేంద్రం వేటు వేసింది. ఆయా సంస్థల విదేశీ సహకార నియంత్రణ చట్టం (ఎఫ్సిఆర్ఎ) లైసెన్స్లను రద్దు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎఫ్సిఆర్ఎ రిజిస్ట్రేషన్ను రద్దు చేయడంతో ఆ ఎన్జిఒలు విదేశాల నుండి నిధులను స్వీకరించలేవు, అందుబాటులో ఉన్న నిధులను కూడా వినియోగించుకునేందుకు అవకాశం ఉండదు. గత ఐదేళ్లలో కేంద్రం సుమారు 6,600 ఎన్జిఒలకు విదేశాల నుండి నిధులు అందకుండా ఎఫ్సిఆర్ఎను రద్దు చేసింది. పదేళ్లలో ఈ సంఖ్య 20,693గా ఉంది.

# రాజమండ్రి పూర్వవైభవానికి ఆదిరెడ్డి నగర మేనిఫెస్టో

- ఆరోగ్య రాజమండ్రి మా ప్రధాన ధ్యేయం - నేరాల నియంత్రణకు రక్షణ దళం ఏర్పాటు
- టూరిజం హబ్‌గా మారుస్తాం - ప్రధాన క్రీడలకు కోచింగ్ సెంటర్ ఏర్పాటు
- రాష్ట్ర పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు మంచి స్పందన
- మీడియా సమావేశంలో నగర మేనిఫెస్టో ప్రకటించిన ఆదిరెడ్డి శ్రీనివాస్,అనుశ్రీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** నగర ప్రజలందరికీ నచ్చే విధంగా తమ మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగింది కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోను ఆశీర్వదించిన విధంగానే తమ మ్యానిఫెస్టోను ఆశీర్వదిస్తారని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ,జనసేన,06 బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 37వ డివిజన్ లలితానగర్‌లోని బోధి స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి సంబంధించి తాను ఎమ్మెల్యే అయిన తరువాత చేపట్టబోయే అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమం, రక్షణ కోసం తీసుకునే చర్యలతో రూపొందించిన ఐదు అంశాల మ్యానిఫెస్టోను టీడీపీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో విజయవంతంగా ముందుకు వెళుతోందన్నారు. నగరంలో తాము పరిశీలించి ప్రజలకు అవసరమైన అంశాలతో రూపొందించిన రాజమండ్రి సిటీకి సంబంధించిన మేనిఫెస్టోను ప్రజల ముందుకు తీసుకువచ్చామన్నారు. నగరాన్ని టూరిజం హబ్‌గా మారుస్తామన్నారు. గౌతమి ఘాట్, సరస్వతి ఘాట్, పుష్కర ఘాట్లను అనుసంధానం చేస్తూ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. టెంపుల్ టూరిజానికి సంబంధించి సర్క్యూట్ ద్వారా ట్రాన్స్పోర్ట్, రెస్టారెంట్ తదితర వాటిని అభివృద్ధి చెయ్యడ జరుగుతుందన్నారు. రాజమండ్రి నుంచి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు స్కాలర్షిప్లు ఇస్తామని, మెగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి ప్రధాన క్రీడలకు కోచింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. నేరాల నియంత్రణ కోసం రాజమండ్రి రక్షణ దళం ఏర్పాటు చేస్తామన్నారు. ఎమర్జెన్సీ కాల్ బాక్స్‌లను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తామన్నారు. ఆరోగ్యానికి సంబంధించి రాష్ట్రంలోనే తొలిసారిగా హెల్త్ ఏటీఎంలను దశలవారీగా ఏర్పాటు చేస్తాం. ఆరోగ్య రాజమండ్రిలో భాగంగా నగరాన్ని మలేరియా డెంగ్యూ రహితంగా తీర్చిదిద్దుతామన్నారు. రాజమండ్రిలో ఐటీ స్టార్టప్ కంపెనీ ఏర్పాటుకు అనుకూలంగా ఇంక్యూ బేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక కంపెనీల్లో యువతకు ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్ కల్పిస్తాచేలా చర్యలు తీసుకుంటామన్నారు. కల్చరల్ హబ్‌గా ఉండాల్సిన రాజమండ్రి వైసిపి పాలనలో క్రైమ్ హబ్‌గా మారిందని ఆరోపించారు. కాగా పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం కావాలనే ఖజానాలో సొమ్ము ఖాళీ చేసిందన్నారు. ఎప్పటి మాదిరిగానే అర్హులకు పెన్షన్లు పంపిణీ చేయాలని ఇటీవలే రిటర్నింగ్ ఆఫీసర్‌ను లిఖితపూర్వకంగా కోరడం జరిగిందన్నారు. అయితే పెన్షన్లు ఇచ్చేందుకు డబ్బుల్లేక పెన్షన్లు ఇచ్చేందుకు కూటమి అడ్డు తగులుతోందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వాలంటరీ వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదన్నారు. వాలంటీర్లు బలవంతంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగం చేస్తున్నారని, నగరంలో ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసే ఉద్యోగులు ఇంకా చాలా మంది ఉన్నారన్నారు. టిడిపి... జనసేన... బిజెపి కార్యకర్తలు అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగులకు సహకరిస్తారన్నారు. అమ్మఒడి పథకాన్ని వైయస్ఆర్‌సీపీ కావాలని దూరం చేసిందని, తమ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే వారికి ఒక్కొక్కరికీ 15 వేల రూపాయిలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పెంచిన ఇంటి పన్నులు, విద్యుత్ బిల్లులను తగ్గించడం జరుగుతుందన్నారు. మంచి ఆలోచనలు, నిర్ణయాలతో తాము ముందుకు వెళుతున్నామని, తమను ఆశీర్వరించి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి జామి సత్యనారాయణ, నగర అధ్యక్షులు వై శ్రీను, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు,తెలుగు యువత నగర కమిటీ అధ్యక్షులు ఉర్లంకల లోకేష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ,నగర బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి,క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి శ్రీనివాస్, అంగన్‌వాడీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి కప్పల వెలుగు కుమారి, తెలుగు మహిళ నగర కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ,రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి విశ్వనాథ రాజు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, ఉపాధ్యక్షులు బూర రమణ,టీడీపీ నాయకులు నిమిషకవి, కె శ్యామల, జనసేన పార్టీ నాయకులు రాజేష్ కన్నా, బాషా లిమ్రా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రామచంద్రపురం లో బత్తుల ప్రత్యూష దేవి ఎన్నికల ప్రచారం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రామచంద్రపురం, పురుషోత్తపట్నం కాలనీలో బత్తుల ప్రత్యూష దేవి ఆధ్వర్యంలో టి డి పి, జనసేన ,నాయకులు కార్యకర్తలతో మహా పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో ఆమె ప్రతి ఇంటికి వెళ్లి వారికున్న సమస్యలను తెలుసుకుంటూ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బత్తు ల బలరామకృష్ణను గాజు గ్లాసు పై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.అడుగడుగునా ప్రజలు తమ సమస్యలను ప్రత్యూషదేవికి వినిపించారు. ఆమె రామచంద్రపురం యానాదులపేటకు ఓట్లు అభ్యర్థించడానికి వెళ్ళినప్పుడు వారు తమ సమస్యలను తెలియజేశారు. వర్షం వస్తే మా ఇంట్లోకి వర్షం వస్తుందని పడుకోడానికి కూడా ఇబ్బందిగా ఉంటుందని, ఇంటి ముందే చెత్తాచెదారం ఉందని, మంచినీళ్లు కావాలన్నా దూరంగా వెళ్లి తెచ్చుకోవాలని, కుళాయి సదుపాయం లేదనివారు తమ ఆవేదన తెలియజేశారు .ప్రభుత్వం కాని,అధికారులు కానీ మా దగ్గరకు రారని తమ బాధను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఈ గ్రామానికి వచ్చిన మా దగ్గరకు రాలేదని వారు వాపోయారు. నాయకులకు ఓట్లు కావాలి కానీ మేము అక్కర్లేదు అని అన్నారు. ఒకవేళ మేము ఏదైనా అడిగితే ఏమైనా అంటారెమో అనే భయం మాలో ఉందని వారు తెలియజేశారు.ప్రత్యూష దేవి మాట్లాడుతూ ఇక్కడ చాలా సమస్యలు ఉన్నాయని బిజెపి టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే యానాదులకు ఇల్లు ఇవ్వడం జరుగుతుందని మంచినీటి సౌకర్యం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గుర్రం ఉదయ భాస్కరావు, కారి చర్ల విజయ శంకర్ మట్ట వెంకటేశ్వరరావు కొడే బత్తుల దొరాజి, బాదంపూడి వీర వెంకటరావు, సుబ్రహ్మణ్యం, మందపల్లి కన్నయ్య, మండ రాంబాబు, షేక్ మీరా షరీఫ్ (రాజు) పల్లి శశికళ, వేములపల్లి గంగరాజు, చిడిపి నగేష్ , కరిపోతు రంగనాయకులు, నందికోళ్ల శ్రీనివాసు, తదితర టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సమన్యాయం - ఏపీకి ప్రత్యేక హెూదా

- 9గ్యారంటీలతో ముందుకెళ్తాం - 5న కేంద్ర పార్టీ మేనిఫెస్టో - బీజేపీ చేతిలో టీడీపి, వైసీపీ కీలుబొమ్మలు...
- టిడిపి, వైసిపి, జనసేన పార్టీలది బీజేపీ భావజాలమే.. - రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో మేనిఫెస్టో
- మీడియా సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** ప్రత్యేక హెూదా సాధించడంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం , ఇప్పుడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వైఫల్యం చెందాయని రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు విమర్శించారు. ప్రత్యేక హెూదాతో పాటు విభజన హామీల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అయన స్పష్టం చేసారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు, కాంగ్రెస్ నేతలతో కల్సి హెూటల్ ఆనంద్ రీజెన్సీలో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రుద్రరాజు మాట్లాడారు. చారిత్రక రాజమండ్రి నుంచి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ కు ధన్యవాదాలు తెలిపారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలతో, తెలంగాణలో ఆరు గ్యారంటీలతో ఎన్నికలకు వెళ్లి అధికారంలోకి వచ్చాక అమలు చేశామని ఆయన చెబుతూ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో 9గ్యారంటీలతో ముందుకువెళ్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే ప్రత్యేక హెూదాపై సంతకం, రైతులకు రుణమాఫీ, కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య, ప్రతి పేద మహిళకు నెలకు 8500 రూపాయలు, ఏడాది లక్ష రూపాయలు, రైతాంగానికి మద్దతు ధర,ఉపాధి హామీ కింద కూలీలలకు కనీస వేతనం, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ, ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి మహిళ పేరుపై 5 లక్షలతో పక్కా ఇళ్లు, వృద్ధులకు వికలాంగులకు పెన్షన్, .. ఇలా తొమ్మిది గ్యారంటీలను అమలు చేస్తామని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ చెప్పిందంటే చేస్తుందని, గతంలో డా వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్, ఫీజు రీ ఎంబెర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు రుణమాఫీ వంటి హామీలు అమలు చేశామని రుద్రరాజు గుర్తుచేశారు. 2004నుంచి 2014 వరకూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఓ స్వర్ణ యుగంలా సాగిందని ఆయన చెబుతూ , ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే, తొమ్మిది గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడుతూ అందరిపట్లా సమన్యాయం పాటించే విధానం కాంగ్రెస్ వల్లనే సాధ్యమని ఆయన చెప్పారు. మతతత్వ పార్టీ బీజేపి దేశ ప్రజలను మోసగిస్తోందని రుద్రరాజు విమర్శించారు. మణిపూర్ అల్లర్లు వంటి ఘటనలు దేశంలో పలుచోట్ల సంభవించాయ న్నారు. మరోసారి బిజెపి గెలిచి మోడీ, షా నేతృత్వంలో ప్రభుత్వం వస్తే, దేశంలో రాజ్యంగ వ్యవస్థలు కుప్పకూలి పోతాయని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని అందుకే అందరిని సమానంగా చూస్తుందన్నారు. రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి అలాగే పవన్ కళ్యాణ్ కూడా బీజేపీ కనుసన్నల్లోనే ఉన్నారని, ఈ మూడు పార్టీలు బిజెపి భావజంతోనే ఉన్నాయని ఆయన పేర్కొంటూ రాష్ట్రంలో ఆ మూడు పార్టీల్లో ఏది గెలిచినా బీజేపి కే మద్దతుగా నిలుస్తాయని మరిచిపోరాదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలో టీడీపీ , వైసీపీ పార్టీలు కీలు బొమ్మలుగా మారాయని ఆయన ధ్వజమెత్తారు. అంతెందుకు, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ రోజైనా విభజన చట్టంలో అమలు చేయమని బిజేపిని ఎందుకు అడగలేదని ఆయన నిలదీసారు. పైగా పార్లమెంటులో 16 కీలక బిల్లుల ఆమోదానికి వైసీపీ మద్దతు ఇచ్చిందని రుద్రరాజు ప్రస్తావించారు. జగన్, చంద్రబాబు ఇద్దరు జైలు, బెయిలు మధ్య ఉన్నారని ఆయన ఎద్దేవా చేసారు. విపక్షాల నేతలపై, ప్రతిపక్ష సీఎం లపై కూడా ఈడీ, సిబిఐ లను కేంద్రం ప్రయోగించి, భయాందోళనలకు గురిచేస్తోందని ఆయన విమర్శించారు. ఇలా భయపెట్టి బీజేపీలో చేర్చుకున్న వెంటనే వాళు ళ్ళ పునీతులయి పోతారా అని ఆయన ప్రశ్నించారు. అంతెందుకు ఈడి, సీబీఐ దగ్గరకు తిరిగిన వాళ్లలో చాలామంది ఆయా రాష్ట్రాల్లో బిజెపి అభ్యర్థులయ్యారని ఎద్దేవా చేసారు. ఈనెల 5వ తేదీన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేస్తారని రుద్రరాజు చెప్పారు. త్వరలోనే రాజమండ్రి ఎంపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించి, ఎన్నికల ప్రచారం చేస్తామని రుద్రరాజు పేర్కొన్నారు. గతంలో రాజమండ్రి ఎంపీలుగా పనిచేసినవారిని, రాజమండ్రిలోని వివిధ వర్గాల పెద్దలను కలుస్తామని, అలాగే అందరితో చర్చించి రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో ఒక మేనిఫెస్టో తయారుచేస్తామని ఆయన తెలిపారు. పిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్. రాజా, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మ శ్రీ , ఏ ఐ సీసీ పరిశీలకులు మనోజ్ చౌహన్, రాజమండ్రి సిటి కాంగ్రెస్ అభ్యర్థి బోడా వెంకట్, రాజమండ్రి రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి బాలే పల్లి మురళి, కొవ్వూరు కాంగ్రెస్ అభ్యర్థిని అరిగెల అరుణకుమారి, రాజానగరం అభ్యర్థి ఎం శ్రీనివాసరావు, అనపర్తి అభ్యర్థి డా వై శ్రీనివాసరావు, నిడదవోలు అభ్యర్థి పెద్దిరెడ్డి సుబ్బారావు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి జంగా గౌతమ్, మార్టిన్ లూథర్, తదితరులు పాల్గొన్నారు.




# మందుల కంపెనీలో అగ్నిప్రమాదం

బాయిలర్ పేలుడుతో ఏడుగురు మృతి

చూసేందుకు వెళ్లిన కంపెనీ ఎండి మృత్యువాత

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి: సిపిఎం



**సంగారెడ్డి,విశ్వం వాయిస్ దినపత్రిక:** :తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మందుల తయారీ కంపెనీ బాయిలర్ పేలి ఎగసిపడిన మంటలతో రియాక్టర్ విస్పోటనం చెంది కంపెనీ ఎండితో సహా ఏడుగురు కార్మికులు అగ్నికి ఆహుతయ్యారు. పదుల సంఖ్యలో కార్మికులు గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. పేలుడు, మంటల తీవ్రతకు ఫ్యాక్టరీ భవనం నేలమట్టమైంది. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామ పరిధిలో ఉన్న ఎస్‌బి ఆర్గానిక్ కెమికల్ ఫ్యాక్టరీలో బుధవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ఈ ఘోరం జరిగింది. మందు బిల్లులకు పౌడర్ తయారుచేసే ఎస్‌బి కెమికల్ కంపెనీ 20 ఏళ్ల క్రితం స్థాపించారు. ప్రస్తుతం కంపెనీలో 150 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో అత్యధిక మంది హత్నూర మండల ప్రాంతానికి చెందిన వాళ్లే ఉన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన షిఫ్ట్‌లో మాత్రం 50 మంది కార్మికులు విధుల్లో ఉన్నట్టు సమాచారం. కంపెనీలో ఉత్పత్తి జరుగుతున్న వేళ ఉష్ణోగ్రతలు పెరిగి ఉన్నట్టుండి బాయిలర్ పేలింది. రసాయనాల కారణంగా నల్లని దట్టమైన పొగతో మంటలు ఆ ప్రాంతాన్ని చుట్టేశాయి. మంటల తీవ్రతకు రియాక్టర్‌లో భారీ పేలుళ్లు సంభవించాయి. దాంతో కంపెనీ మొత్తం దట్టమైన పొగమబ్బులు కమ్ముకున్నాయి. అగ్నికీలలు ఎగసిపడ్డాయి. భారీ పేలుళ్ల వల్ల బాయిలర్, రియాక్టర్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో కొందరు అక్కడికక్కడే మృతిచెందారు. కాలిన గాయాలతో పలువురు బయటకు పరుగులు తీశారు. కంపెనీలో ఏం జరుగుతుందోనన్న ఆందోళనతో చూసేందుకు లోపలికి వెళ్లిన కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రవి శర్మ, ప్రొడక్షన్ ఇన్‌చార్జీలు సుబ్రమణ్యం, దయానంద్‌తో పాటు మెయింటెనెన్స్ ఇన్‌చార్జి సురేష్ పాల్ కూడా మృతిచెందారు. కంపెనీ సిబ్బందితో పాటు కార్మికులు కలిపి ఏడుగురు మరణించినట్టు ప్రాథమికంగా గుర్తించారు. పేలుళ్ల దాటికి, మంటల వల్ల 30 మందికి పైగా కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఐదుఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సంగారెడ్డి ఎస్పి చెన్నూరి రూపేష్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలను పర్యవేక్షించారు. సంఘటనా స్థలాన్ని మంత్రి కొండా సురేఖ సందర్శించారు. అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## మృతుల కుటుంబాలను ఆదుకోవాలి:సిఐటియు

ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, కోశాధికారి కె.రాజయ్య డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లాలోని ఫ్యాక్టరీలను తనిఖీ చేసి సేఫ్టీ మెజర్‌మెంట్స్ లేని కంపెనీలను సీజ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు.

# పెన్షన్ ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం

## తీవ్రంగా ఖండించిన సిపిఎం రాష్ట్ర కమిటీ

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్**
:సచివాలయాలకు రప్పించి వృద్ధులకు పెన్షన్ ఇవ్వలేని ప్రభుత్వ అసమర్థ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈమేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం ప్రకటన విడుదల చేశారు. పెన్షన్ కోసం వచ్చి వృద్ధులు మరణించడంపట్ల విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. 3వ తేదీకి కూడా పెన్షన్ పంపిణీ చేయలేక వృద్ధులు, వికలాగులు, మహిళల్ని ఎండలో శిక్షించడం భావ్యం కాదని పేర్కొన్నారు. తక్షణం పెన్షన్లు పంపిణీ చేయాలని, ఎండ తీవ్రత దృష్ట్యా సచివాలయాల వద్ద షామియానాలు ఏర్పాటు చేయాలని, లబ్దిదారులకు ఇళ్ల వద్దకే వెళ్లి అందించాలని డిమాండు చేశారు. పెన్షన్‌దారుల కష్టాలకు వైసిపి, టిడిపి పార్టీలే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. వారి రాజకీయ సమరంలో వృద్ధులు, వికలాంగులు, మహిళలు సమిధల్లా మారుతున్నారని తెలిపారు. వీరికి రక్షణగా సిపిఎం కార్యకర్తలు నిలబడి అందరికీ పెన్షన్ ఇంటివద్దే సకాలంలో అందేలా ఆందోళనలు చేయాలని రాష్ట్ర కమిటీ కోరింది.

**రేపు రాష్ట్ర కమిటీ సమావేశం**

రాష్ట్రంలో పోటీచేసే అసెంబ్లీ స్థానాల సర్దుబాటు మరియు, సీట్లను ఖరారు చేసేందుకు నేడు అత్యవసర రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పాల్గంటారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి, వివిధ పార్టీల వైఖరులు, ఇతర వామపక్ష లౌకిక పార్టీలతో సిపిఎం ఎన్నికల సర్దుబాట్లపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు.







# ఏంటీ అంటీ.. ఈ ఘాటు గుమగుమలు..

అనసూయ కంప్లీట్ గా తన లుక్ మార్చేసింది. క్రేజీగా అనిపించే లుక్ లో ఫోజులు ఇచ్చింది. బుల్లితెరపై యాంకర్ గా రాణించిన అనసూయ ప్రస్తుతం బిజీ బిజీగా సినిమాలు చేస్తూ క్రేజీ నటిగా మారిపోయింది. అనసూయకి సోషల్ మీడియాలో ఉండే ఫాలోయింగ్ వేరు. అనసూయ వెండితెరపై గ్లామర్ పాత్రలు చేయనప్పటికీ నటనతో అందరినీ మెప్పిస్తోంది. గతంలో అనసూయ జబర్దస్త్ లాంటి షోలకు యాంకరింగ్ చేస్తూ బుల్లితెరపై గుర్తింపు పొందింది. అయితే అనూహ్యంగా అనసూయ టెలివిజన్ కి దూరమైంది. సినిమా ఆఫర్స్ ఎక్కువగా వస్తుండడంతో అనసూయ ఈ నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం అనసూయ పుష్ప 2లో దాక్షాయణి పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అనసూయ సోషల్ మీడియాలో ఎప్పుడూ సూపర్ యాక్టివ్ గా ఉంటుంది. అందమైన చీరల్లో, ట్రెండీ అవుట్ ఫిట్స్ లో అనసూయ ఫోజులు ఇవ్వడం చూస్తూనే ఉన్నాం. తాజాగా అనసూయ కంప్లీట్ గా తన లుక్ మార్చేసింది. క్రేజీగా అనిపించే లుక్ లో ఫోజులు ఇచ్చింది. మినీ డ్రెస్ లో ఆమె ఇచ్చిన ఫోజులు వైరల్ అవుతున్నాయి. అనసూయ కొత్త లుక్ పై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫోటోలకు అనసూయ అదిరిపోయే క్యాప్షన్ కూడా పెట్టింది. 'నేను మహిళని , భయం లేదు, సెక్సీగా ఉంటాను, అజేయురాలిని, సృజనాత్మకత కలిగిన మహిళని, మీకు ఏమైనా నేర్పించగలను.. నేను మిమ్మల్ని ప్రేమించగలను అంటూ అనసూయ కామెంట్ పెట్టింది. తనని ట్రోల్ చేసే హేటర్స్ కోసమే అనసూయ ఈ క్యాప్షన్ పెట్టింది అని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

సినీ వాయిస్ CINEMA




# చీరకట్టులో బ్యాక్ అందాలతో ఆకట్టుకుంటున్న సారా అలీ ఖాన్..!

మోస్ట్ బ్యూటిఫుల్ బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ ముద్దు గుమ్మ బాలీవుడ్ ఇండస్ట్రీ లో టాప్ హీరోలలో ఒకరు అయినటువంటి సైఫ్ అలీ ఖాన్ కూతురు. అంతటి క్రేజ్ కలిగిన నటుడి కూతురిగా సినీ పరిశ్రమలోకి నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈమె ఆ తర్వాత కొంతకాలానికే తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్ ను బాలీవుడ్ ఇండస్ట్రీ లో సంపాదించుకుంది. ప్రస్తుతం ఈమె అనేక సినిమాలలో నటిస్తూ కెరియర్ ను మంచి జోష్ లో ముందుకు సాగిస్తుంది. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలలో నటించిన ఈ ముద్దు గుమ్మ చాలా సినిమాలలో తన అందాలను కూడా భారీగా ఆరబోసి వెండి తేరపై కుర్ర కారకు సెగలు పుట్టించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అలా సినిమాలలో తన అందాలను భారీగా ఆరబోస్తూ వస్తున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో కూడా అందుకు ఏ మాత్రం తగ్గకుండా తన అందాలను భారీగా అరబోస్తుంది.

క్రీడా వాయిస్

## రి క్వార్టర్స్‌లో ఓడిన నాగల్



రాబట్(మొరాకో): ఇక్కడ జరుగుతున్న ఎటిపి-250 మర్రకెచ్ ఓపెన్‌లో భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నాగల్ పోరాటం ప్రి క్వార్టర్స్‌లో ముగిసింది. బుధవారం జరిగిన ప్రి క్వార్టర్స్ పోటీలో నాగల్ మూడుసెట్ల హెూరాహెూరీ పోరులో ఓటమిపాలయ్యాడు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో సుమిత్ 6-1, 3-6, 4-6తో ఇటలీకి చెందిన సొనేగో చేతిలో ఓడాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో సుమిత్ 95వ స్థానంలో ఉండగా.. 6.3అంగుళాల పొడగరి అయిన ఇటలీకి చెందిన సొనేగో టాప్-20 ప్లేయర్. ఇక పురుషుల డబుల్స్‌లో యుకీ బాంభ్రీఅల్బానో(ఫ్రాన్స్) జంట 3-6, 4-6తో నెదర్లాండ్స్ జంట చేతిలో వరుససెట్లలో ఓడారు.

## 28న బంగ్లాదేశ్ పర్యటనకు భారత మహిళలు



ముంబయి: ఈనెల 28న భారత మహిళలజట్టు బంగ్లాదేశ్ పర్యటనకు బయల్దేరి వెళ్లనుంది. ఈ పర్యటనలో భాగంగా టీమిండియా జట్టు బంగ్లాతో ఐదు టి20ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను భారతాబంగ్లాదేశ్ క్రికెటర్ బోర్డులు అధికారికంగా ధృవీకరించాయి. 28, 30, మే 9న సిగ్స్ వేదికలో జరిగే మ్యాచ్‌లు ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరగనున్నట్లు బంగ్లాబోర్డు బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. సిగ్స్ వేదికగా 28న జరిగే తొలి మ్యాచ్‌లో ఈ సిరీస్ ప్రారంభమౌతుందని.. మే 9న అదే వేదికలో జరిగే చివరి మ్యాచ్‌తో సిరీస్ ముగియనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపింది.

షెడ్యూల్%ా
%ఏప్రిల్ 28 : తొలి టి20(సిగ్స్)
ఏప్రిల్ 30 : రెండో టి20(సిగ్స్)
మే 2 : మూడో టి20(సిగ్స్ ఔటర్)
మే 6 : నాల్గో టి20(సిగ్స్ ఔటర్)
మే 9 : ఐదో టి20(సిగ్స్)

# కొలకత్తా విక్టరీ

విశాఖ వేదికగా జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై కోల్‌కత్తా నైట్ రైడర్స్ ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన కోల్ కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 272 పరుగులు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే ఇది రెండో అత్యధిక స్కోరు. 273 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్లు చేతులెత్తేయడంతో 166 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో 106 పరుగుల భారీ తేడాతో ఢిల్లీపై కేకేఆర్ గెలుపొందింది. సాగరనగరం వైజాగ్ లో సునామీ వచ్చింది. కానీ అది కేవలం పీఎం పాలెం స్టేడియంలో మాత్రమే. కోల్ కతా బ్యాటర్లు వీరవిహారం చేశారు. వారి ధాటికి తమ ముందు పోస్ట్ అయిన 273 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో ఢిల్లీ బ్యాటర్లు అద్భుతాలేం చేయలేదు. పవర్ ప్లేలోనే 4 వికెట్లు కోల్పోయారు. ఇక అంతే. మ్యాచ్ అక్కడే అయిపోయింది. చివరకు ఢిల్లీ 17.2 ఓవర్లలో 166 స్కోర్ చేసి, 106 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఢిల్లీ కెప్టెన్ రిషబ్ పంత్ వరుసగా రెండో మ్యాచ్ లో ఫిఫ్టీ కొట్టటం, అది కూడా తనదైన అటాకింగ్ స్టయిల్ లో ఆడటం, ట్రిస్టన్ స్టబ్స్ కూడా ఫిఫ్టీ చేయటంతో.... ఓటమి అంతరం కాస్త తగ్గింది అంతే. కేకేఆర్ బౌలర్లలో వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి చెరో 3 వికెట్లు పడగొట్టారు. మిచెల్ స్టార్క్ రెండు, సునీల్ నరైన్, రస్సెల్ చెరో వికెట్ తీశారు.



కానీ అంతకముందు కోల్ కతా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దగ్గర్నుంచి ఒకటే బాదుడు. మొదటి రెండు ఓవర్లు కాస్త సైలంట్ గా ఉన్నారు కానీ, అప్పట్నుంచి నరైన్... బీభత్సం సృష్టించాడు. కుర్ర బౌలరా లేక అనుభవజ్ఞుడా అని చూడలేదు. ప్రతి ఒక్కరికీ బౌండరీ దారి చూపించాడు. 7 ఫోర్లు, 7 సిక్సులతో 85 స్కోర్ చేశాడు. ఇది తన అత్యధిక వ్యక్తిగత స్కోర్. మరోవైపు... కుర్ర బ్యాటర్ ఆంగ్ క్రిష్ రఘువంశీ... 200 స్ట్రయిక్ రేట్ తో హాఫ్ సెంచరీ చేశాడు. ఇక చివర్లో రసెల్ తన మజిల్ పవర్ చూపించాడు. రింకూ సింగ్ కూడా చిన్నపాటి రచ్చ చేశాడు. రసెల్ 41, రింకూ 26 స్కోర్ చేశాడు. మొత్తం మీద కోల్ కతా 272 పరుగులు చేసి సన్ రైజర్స్ రికార్డ్ స్కోర్ 277కి ఐదు పరుగుల దూరంలో నిలిచిపోయింది. వరుసగా మూడు మ్యాచుల్లో మూడు విజయాలు సాధించడమే కాక, ఈ భారీ విజయంతో నెట్ రన్ రేట్ ను అద్భుతంగా మెరుగుపర్చుకున్న కోల్ కతా... పాయింట్స్ టేబుల్ లో టాప్ కు దూసుకెళ్లింది..



విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com